

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 235 | మంగళవారం 12 మే 2026 | పేజీలు 8 | వెల : 05

## ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు భారత్ తలొగ్గదని నిరూపించాం

- చంద్రయాన్ ప్రాజెక్టులో రోవర్ దిగేచోటును శివశక్తి పాయింట్ అని పేరు పెట్టాం
- "సోమనాథ్ దేవాలయ అభివృద్ధిలో శివుడి ఆశీస్సులు ఉన్నాయి
- సోమనాథ్ దేవాలయ రూపురేఖలు పూర్తిగా మారుస్తున్నాం
- సోమ్‌నాథ్ మహాదేవ్ ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకల్లో మోదీ



# పరిశ్రమల ప్రోత్సాహానికి సీఐఐ సరైన వేదిక



- రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడానికి నిరంతరం కృషి చేస్తున్నాం
- దిల్లీలో సీఐఐ వార్షిక సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌పై వివరించిన సీఎం

**అమరావతి**

భారత ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక పురోగతిలో సీఐఐ కీలకపాత్ర పోషించిందని సీఎం చంద్రబాబు అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా సీఐఐ వార్షిక సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి సదస్సులో వివరించారు. అదే విధంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ గురించి తెలిపారు. భారత పరిశ్రమల ప్రోత్సాహానికి సీఐఐ సరైన వేదికని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నాకు రెండు అజెండాలున్నాయని, ఒకటి జాతీయ, రెండు రాష్ట్ర అజెండాలని సీఎం వివరించారు. రెండు అజెండాలను పారిశ్రామికవేత్తలు ప్రోత్సహిస్తారనే నమ్మకం ఉందనే విశ్వాసాన్ని చంద్రబాబు వ్యక్తం చేశారు. భారత ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక పురోగతిలో సీఐఐ కీలకపాత్ర పోషించిందని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వాలు ఎకో సిస్టమ్‌ను మాత్రమే సృష్టిస్తాయన్న సీఎం, ఇన్నొవేటర్లు, పారిశ్రామికవేత్తలు దీర్ఘకాల ఆర్థిక పరిపుష్టికి దోహదం చేస్తారని కొనియాడారు. గత 1990లో సంస్కరణల మాదిరిగా భారత్ మరో మైలురాయి ముంగిట ఉందని అభిప్రాయపడ్డారు. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు, క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోందన్నారు. ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణలు తదుపరి గ్లోబల్ ఎకనమిక్ ఆర్డర్‌ను నిర్ధరిస్తాయనన్నారు. - మిగతా3లో

# నకిలీ వైద్యులకు చెక్..

- 'ఆయుష్' సేవల్లో కొత్త శకం
- సంప్రదాయ వైద్యానికి పూర్వ వైభవం
- నాణ్యత పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఏపీ అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టానికి సవరణ
- కొత్త విధివిధానాల రూపకల్పనకు 3 ప్రత్యేక కమిటీల ఏర్పాటు

**అమరావతి**

రాష్ట్రంలో వైద్య సేవల రంగంలో కూటమి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. ఆయుష్ (ఆయుర్వేద, యోగా, యునానీ, సిద్ధ, హోమియోపతి) వైద్య సేవల్లో నాణ్యతను మరింత పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. సమాజంలో గుర్తింపు లేని, నకిలీ వైద్యులకు కళ్లెం వేసే దిశగా పక్కా చర్యలు చేపట్టింది. ఇందుకోసం సంబంధిత చట్టానికి - మిగతా3లో



## జులై 1 నుంచి వీబీజీ రామ్‌జీ పథకం అమలు

- మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం స్థానంలో వీబీజీ రామ్‌జీ పథకం
- జులై ఒకటి నుంచి అమల్లోకి రానున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నోటిఫికేషన్ జారీ

## ఇక వారానికి 48 గంటలే పని

- ఓవర్‌టైమ్ పనికి అదనపు చెల్లింపు
- కొత్త లేబర్ కోడ్‌లపై కేంద్రం గెజిట్ నోటిఫికేషన్
- కొత్త లేబర్ కోడ్‌లపై తుది నిబంధనలతో 30 గెజిట్లు
- మే 8, 9 తేదీల్లో ప్రచురించిన కేంద్రం
- కనీస వేతనం లెక్కింపు సూత్రం తొలగింపు
- ఫ్లోర్ వేజ్‌ను ఇంకా ఖరారు చేయని కేంద్రం



## 2027 గోదావరి పుష్కరాలలోపు

# పోలవరం పూర్తికి సహకరించాలి




- దిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన
- పోలవరం ప్రాజెక్టు తదుపరి పనులకు నిధులు మంజూరు చేయాలని పాటిల్‌కు వినతి
- తొలి దశలో 41.15 మీటర్ల మేర నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలను పూర్తి చేయాలి
- 2026 ఏప్రిల్ 2 నాటికి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి అయ్యింది
- గ్యాప్ 1, గ్యాప్ 2లో కీలకమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి

**అమరావతి**

2027 గోదావరి పుష్కరాలలోపు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును పూర్తి చేసేందుకు సహకారం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. దిల్లీలో పర్యటిస్తున్న చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పలువురు కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులతో వరుస భేటీలు అయ్యారు. తొలుత పార్టీ ఎంపీలతో సమావేశమై, దిల్లీలో వివిధ శాఖల వారీగా జరుగుతున్న పనుల పురోగతిని ముఖ్యమంత్రి సమీక్షించారు. తొలి దశలో 41.15 మీటర్ల మేర నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలను పూర్తి చేయాలని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను చంద్రబాబు కోరారు. ఇప్పటికే తాను స్వయంగా 5 సార్లు ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని సమీక్షించినట్టు వివరించారు. 2026 ఏప్రిల్ 2 నాటికి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి అయ్యిందని చెప్పారు. గ్యాప్ 1, గ్యాప్ 2లో కీలకమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ - మిగతా3లో



## విదేశీ మారక వ్యయాన్ని తగ్గించాలి

- ఆదా చేయడంతో పాటు సంపాదించాలి కూడా
- పశ్చిమాసియా ఉద్రిక్తతలపై కీలక వ్యాఖ్యలు
- విదేశీ మారక ద్రవ్య వ్యయాన్ని తగ్గించాలని విజ్ఞప్తి
- సీఐఐ వార్షిక బిజినెస్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

## శాంతి భద్రతల పరిరక్షణకే తొలి ప్రాధాన్యత

- కంకిపాడులో కొత్త పోలీసు స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన హోంమంత్రి
- మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి సర్కిల్ కార్యాలయం ప్రారంభం
- ఇన్‌విజిబుల్ పోలీసింగ్ బలపడాలని ఆకాంక్షించిన అనిత



**అమరావతి**

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణనే తమ తొలి ప్రాధాన్యత అని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలం కంకిపాడులో పర్యటించిన అనిత, మరో మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి కంకిపాడులో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. పర్యట నలో భాగంగా ముందుగా కంకిపాడు చేరుకున్న హోం మంత్రి అనిత - మిగతా3లో



## ఎంకే స్టాలిన్‌తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

- ఇతర పార్టీల నేతలతో కూడా!
- వైకో, అన్బుమణి, సీమన్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన విజయ్
- మంగళవారం వీసీకే నేత తరుమావళవన్‌ను కూడా కలవనున్నట్లు సమాచారం!

# 2027 గోదావరి పుష్కరాలలోపు పోలవరం పూర్తికి సహకరించాలి

-మొదటిపేజీ తరువాయి

డ్యామ్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రజాభిప్రాయ సేకరణ పెండింగ్‌లో ఉండటంతో 2011లో ఇచ్చిన స్టాప్ వర్క్ ఆర్డర్ ఉత్తర్వులను శాశ్వతంగా ఉపసంహరించుకోవాలని కేంద్రమంత్రిని చంద్రబాబు కోరారు. దీనివల్ల పోలవరం ప్రాజెక్టు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా చేపట్టేందుకు వీలవుతుందని స్పష్టం చేశారు.సాగునీటి అవసరాల దృష్ట్యా మొదట నిర్ణయించిన దానికంటే కుడి, ఎడమ కాల్వల సామర్థ్యం 17,500 క్యూసెక్కులకు పెంచామన్నారు. కాల్వల సామర్థ్యం పెంచిన మేరకు నిధులను రీఎంబర్సు చేయాలని అన్నారు. ప్రాజెక్టు తదుపరి పనులకు నిధులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలోని వివిధ పథకాల పునరుద్ధరణకు నిధుల మంజూరు కోరుతూ లేఖ రాశారు.

**ఆనకట్ట ఎత్తు పెంచితే విఘాతం**

రాష్ట్రవ్యాప్తంగా 297 నీటి వనరుల పునరుద్ధరణకు రూ.285 కోట్ల నిధుల విడుదలకు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. సుప్రీం తీర్పు వచ్చేవరకూ ఆలమట్టి ఎత్తుపై గెజిట్ విడుదల చేయవద్దని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆనకట్ట ఎత్తును 524.25 మీటర్లకు పెంచితే ఏపీ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని తెలిపారు.

**కేంద్ర జలశక్తి శాఖకు సీఎం చంద్రబాబు లేఖ**

పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు అనుమతుల మంజూరుకు సీఎం చేయాలని కేంద్రమంత్రిని కోరారు. వృథాగా పోయే 200 టీఎంసీల వరద జలాలను మళ్లించేలా ప్రాజెక్టు చేపడుతున్నట్టు వెల్లడించారు. వంశధారపై నేరడి బ్యారేజ్ నిర్మాణానికి గెజిట్ ప్రకారం ముందుకెళ్తామన్నారు. 8 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కుడివైపున హెడ్ స్లూయిస్ నిర్మాణం చేపడతామని అన్నారు. అవసరమైన భూసేకరణకు ఒడిశాను ఆదేశించాల్సిందిగా పాటిల్‌కు సీఎం చంద్రబాబు లేఖ ఇచ్చారు.




**ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తాం**

సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కేంద్రమంత్రి పాటిల్?తో భేటీ అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కరవు రహితంగా మార్చే ప్రాజెక్టు పోలవరమని అన్నారు. కేంద్రం అందిస్తున్న సహకారానికి మంత్రి నిమ్మల ధన్యవాదాలు తెలియజేశారు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి కానుందని పేర్కొన్నారు. ప్రధాని చేతుల మీదుగా పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. వైఎస్సార్సీపీ పట్టించుకోని తుంగభద్రకు మొత్తం గేట్లను కొత్తవి నిర్మిస్తున్నామని అన్నారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానం యాక్షన్ ప్లాన్ తయారీపై కేంద్రమంత్రి పాటిల్?తో చర్చించామని నిమ్మల వెల్లడించారు.

దిల్లీ పర్యటనలో భాగంగా అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఆయన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. విభజన చట్టంలోని పెండింగ్ హామీల్లో పెండింగ్ అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అమరావతిలో మరిన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుపై పలు ప్రతిపాదనలు అందించినట్లు తెలిసింది. ముఖ్యంగా గత ఐదేళ్లలో రాష్ట్రానికి రావలసిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, కోఆపరేటివ్ శాఖ నుంచి రాష్ట్రానికి మరింత సహకారంతో పాటు పోలవరం ప్రాజెక్టు నిధుల విడుదలలో జాప్యం లేకుండా చూడాలని కోరారు. అమరావతి పనుల పురోగతిని వివరించి నిధుల సహకారం పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# నకిలీ వైద్యులకు చెక్

-మొదటిపేజీ తరువాయి

కీలక సవరణలు చేసింది. ఈ చట్ట సవరణ బిల్లుకు రాష్ట్ర గవర్నర్ కూడా తన ఆమోద ముద్ర వేశారు. రాష్ట్రంలో సంప్రదాయ వైద్య విధానాలకు పూర్వ వైభవం తీసుకురావాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఆయుర్వేద, హోమియో, సిద్ధ, యూనాని, నేచురోపతి వైద్యానికి ప్రజల్లో మరింత ప్రాచుర్యం తెచ్చేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇందులో భాగంగా 'ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం-2022'కు సవరణ చేసే బిల్లును ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ సవరణ బిల్లుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలపడంతో, ఇది త్వరలో పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది.

**3 ప్రత్యేక కమిటీలతో కసరత్తు**

చట్ట సవరణతో పాటు, కొత్త విధివిధానాలను కూడా తీసుకురాబోతున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ విధివిధానాల రూపకల్పన కోసం ప్రభుత్వం మూడు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. టెక్నికల్ (సాంకేతిక), ఎక్స్‌పర్ట్స్ (నిపుణుల), స్టేక్ హోల్డర్స్ (భాగస్వాముల) కమిటీలను ప్రత్యేకంగా వేశారు. ఒక్కో కమిటీలో ముగ్గురు కీలక అధికారులు, సీనియర్ వైద్యులు, ఆ రంగంలోని నిపుణులు ఉంటారు. ఈ కమిటీలు కేవలం అధికారులతోనే కాకుండా ఆయుష్ వైద్య రంగ నిపుణులు, సామాన్య ప్రజలను కూడా భాగస్వామ్యం చేయనున్నాయి. క్షేత్రస్థాయిలో వారి సూచనలు, సలహాలను కూడా ఈ కమిటీలు పరిగణనలోకి తీసుకోనున్నాయి. ఆ తర్వాత ఈ నెలాఖరుకల్లా పక్కా నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నాయి.

**పొరుగు రాష్ట్రాల విధానాల పరిశీలన**

విధివిధానాల రూపకల్పన కోసం మన పక్క రాష్ట్రాలైన కేరళ, కర్ణాటక, తమిళనాడులో అమలవుతున్న అత్యుత్తమ అంశాల ను ఈ కమిటీలు నిశితంగా పరిశీలిస్తాయని ఆయుష్ విభాగం ఇన్‌ఛార్జి డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ పేర్కొన్నారు. తద్వారా రాష్ట్రంలో ఒక లోప రహితమైన విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. గ్రామాల్లో నామమాత్రపు బోర్డులు పెట్టి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులకు (క్వాక్స్‌కు) ఇకపై కష్టకాలం మొదలైనట్లే. కొత్తగా రాబోయే నిబంధనల ప్రకారం రాష్ట్రంలో నడిచే ఆయుష్ క్లినిక్‌లు, ఆసుపత్రులు తప్పనిసరిగా ఆయుష్ శాఖ నుంచి రిజిస్ట్రేషన్ (గుర్తింపు) పొందాల్సి ఉంటుంది. సరైన, కచ్చితమైన విద్యార్హతలు కలిగిన వారి ద్వారా మాత్రమే ఇకపై ప్రజలకు ఆయుష్ వైద్య సేవలు అందుతాయి.

**అవనిగడ్డ నియోజకవర్గంలో మంత్రి పర్యటన**

మరోవైపు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అవనిగడ్డ నియోజకవర్గంలో పర్యటించారు. గ్రామీణ ప్రాంత పేద ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చల్లపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.

చల్లపల్లిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన 'బయో వ్యర్థముల గదుల సముదాయాన్ని' కూడా ఆయన లాంఛనంగా ప్రారంభించారు. మోపిదేవి పంచాయతీ పరిధిలోని రావివారిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించిన మొదటి అంతస్తు గదిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రతి పేదవాడికీ నాణ్యమైన వైద్యాన్ని అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పునరుద్ఘాటించారు.

# నేతలపై అపనమ్మకమే...

## క్లైమాక్స్‌లో బిగ్ ట్విస్ట్.. మహానాడు వేదిక చేంజ్

**నెల్లూరు :** తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ మహానాడు జరిపినా తమ సొంత ఇంటి కార్యక్రమంగానే భావిస్తుంటారు టీడీపీ క్యాడర్. అలాంటి పసుపు పండుగ జరిపే అవకాశం ఈ సారి మొదట సిక్కోలు గడప తొక్కింది. రాక రాక జిల్లాకు ఛాన్స్ ఇచ్చినట్లే ఇచ్చి..మహానాడును నెల్లూరుకు ఎందుకు తరలించారంటూ కార్యకర్తలు పెదవి విరుస్తున్నారట. అయితే పసుపు పండుగ నెల్లూరుకు షిఫ్ట్ కావడం వెనుక సిక్కోలు టీడీపీలో ఇంటర్నల్‌గా పెద్ద కథే నడిచిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.ఏపీ పాలిటిక్స్‌లో ఎప్పుడూ హాట్ టాపిక్‌గా ఉండే జిల్లా శ్రీకాకుళం. ఏ పార్టీ అధికారంలో ఉన్నా జిల్లా నేతలకు పెద్దపీట వేస్తుంటారు ఆ పార్టీ అధినేతలు. ఇక టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి కంచుకోటగా నిలిచిన జిల్లా ఇది. స్వయంగా ఎన్టీఆరే శ్రీకాకుళం జిల్లా నుంచి బరిలోకి దిగి గెలిచారంటూ తెలుగు తమ్ముళ్లు గుర్తు చేస్తున్నారు. 2024లో కూడా సిక్కోలు వాసులు టీడీపీకి బ్రహ్మరథం పట్టడంతో క్లీన్ స్వీప్ చేశారు. దీంతో టీడీపీ అధినేత కూడా కింజరాపు అచ్చెన్నాయుడుకు రాష్ట్ర మంత్రి వర్గంలో.. రామ్మోహన్ నాయుడుకు కేంద్ర మంత్రివర్గంలో అవకాశం ఇచ్చారు. ఇక క్యాడర్‌తో సమావేశంలో భాగంగా జిల్లాలో ఈ సంవత్సరం టీడీపీ పసుపు పండగ మహానాడు సిక్కోలులోనే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్.ఇచ్చిన మాట ప్రకారం ఈ సంవత్సరం శ్రీకాకుళం జిల్లాలోనే టీడీపీ మహానాడుకు ఏర్పాట్లు చేయాలంటూ లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. పార్టీ పెద్దలు, జిల్లా ఇంచార్జ్ మంత్రితో సహా టీడీపీ కీలక నేతలంతా రంగంలోకి దిగారు. మహానాడుకు అనువైన స్థలాల కోసం జల్లెడ పట్టారు. శ్రీకాకుళం జిల్లాలోని పైడి భీమవరంతో పాటు శ్రీకాకుళం పట్టణంలోని చాపురం, పాత్రునివలస వంటి ప్రాంతాల్లో పర్యటించి అనువైన స్థలాలు ఎంపిక చేశారు. వాస్తు సిద్ధాంతులు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇక పనులు షూరూ చేయండని అధిష్టానం నుంచి ఆదేశాలు కూడా వచ్చాయి. జిల్లాలో మహానాడు జరుగుతుందంటూ తెలుగు తమ్ముళ్లు సైతం ఖుస్ అయ్యారు. సీన్ కట్ చేస్తే క్లైమాక్స్‌లో బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. మహానాడు వేదిక శ్రీకాకుళం జిల్లా నుంచి నెల్లూరుకు మారిపోయింది. దీంతో సిక్కోలు టీడీపీ క్యాడర్ అంతా షాక్ అయిపోయిన పరిస్థితి.తెలుగు వార్తలుమహానాడు వేదిక మార్పునకు సిక్కోలు టీడీపీ నేతల తీరే కారణమన్న చర్చ జరుగుతోంది. ఉత్తరాంధ్రలో ప్రధానమంత్రి మోదీ పర్యటన ఉందని..ఆ కార్యక్రమాన్ని కూడా పెద్దఎత్తున నిర్వహించే ప్లాన్ ఉండటంతోనే మహానాడు వేదికను మార్చినట్లు పైకి చెబుతూ వస్తున్నారు నేతలు. కానీ అసలు కారణం వేరే ఉందంటూ గుసగుసలు మొదలయ్యాయి. మహానాడు నిర్వహణ, ఏర్పాట్లు కోసం ఇనీషియేషన్ తీసుకోవాల్సిన సిక్కోలు టీడీపీ ముఖ్యనేతలు అధిష్టానం ఆశించినంత ఉత్సాహం చూపించలేదట. పసుపు పండుగ అంటే దాదాపు 20 రోజులు అక్కడే మకాం వేయాలి. అతిథులకు వసతి ఏర్పాట్లు, పసందైన వంటకాలు వడ్డించడం వంటివి చాలా రిస్క్. ఈ స్థాయిలో ఎఫర్ట్స్ పెట్టి మహానాడు నిర్వహణకు అరేంజ్‌మెంట్స్ చేసేందుకు కీలక నేతలెవరూ ముందుకు రాలేదన్నది ఇన్‌సైడ్ టాక్.ఏదో లోకేశ్ నుంచి ఆదేశాలు వచ్చాయి కాబట్టి ..స్థల పరిశీలన అంటూ హడావుడి చేశారే తప్ప..లీడర్లలో సీరియస్‌నెస్ కనిపించల ేదట. దీంతో శ్రీకాకుళం నేతలను నమ్ముకుంటే..సీన్ సితారైపోతుందని భావించిన పార్టీ పెద్దలు..వెంటనే మహానాడు వేదికను మార్చేశారట. పసుపు పండుగ నిర్వహణకు ఆసక్తిగా ఉన్న సింహపురి నేతలు మహానాడు బాధ్యతలను భుజాన వేసుకున్నారట. ఇప్పటికే ఏర్పాట్లకు శంకుస్థాపన చేసి..పనులను స్పీడప్ చేశారు. అయితే రాకరాక అవకాశం దక్కితే మహానాడు వేదిక మరో చోటుకు తరలిపోయేలా చేశారంటూ శ్రీకాకుళం టీడీపీ క్యాడర్ తమ నేతలపై తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. సొంత జిల్లాలో మహానాడు వేడుక జరుగుతుందని సంబరపడితే..ఆ ఆనందం ఎంతసేపు మిగలలేదంటూ నిరుత్సాహ పడిపోయారట. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ పదవులు వెలగబెట్టిన అనుభవమున్న నేతలు..మహానాడును నిర్వహించలేకపో యారా.? అంటూ పెదవి విరుస్తున్నారు



## పరిశ్రమల ప్రోత్సాహానికి సీఐఐ సరైన వేదిక

-మొదటిపేజీ తరువాయి

సరైన సమయంలో సరైన నాయకుడైన మోదీ దేశానికి నేతృత్వం వహించడం మన అదృష్టమన్నారు. ఆర్థిక సంస్కరణలకు ముందు, తర్వాత ఎందరో ప్రధానులను చూశానని, అయితే ప్రస్తుత ఆర్థిక సంస్కరణల వల్ల మనందరికీ ఒక అవకాశం వచ్చిందన్నారు. వీటి ద్వారా సృజనాత్మకతతో వైవిధ్యంగా ఆలోచించే అవకాశం వచ్చిందని, దేశంలో స్థిరమైన ప్రభుత్వం కొనసాగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. పశ్చిమబెంగాల్‌లో నాలుగైదు దశాబ్దాలుగా వెనకబడి ఉందని, మోదీ నాయకత్వంలో సరికొత్త పశ్చిమబెంగాల్‌ను ప్రజలు ఇప్పుడు చూస్తారని వివరించారు.

మోదీ సంస్కరణల వాది మాత్రమే కాదు, విజేత అని సీఎం చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. సంస్కరణలతో పారిశ్రామికవేత్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రధాని జాతీయ మిషన్ ప్రకటించారని గుర్తు చేశారు. ఏడెనిమిది అంశాలతో ప్రధాని జాతీయ మిషన్ ప్రకటించారని, ప్రధాని జాతీయ మిషన్‌ను అందరూ ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇది కేవలం ప్రధాని టాస్క్ మాత్రమే కాదు, మనందరిది అని సీఎం పేర్కొన్నారు. సంక్షోభం నుంచి వచ్చిన సవాళ్లను అవకాశాలుగా మలుచుకోవాలన్నారు. భారత్ అన్‌స్టాపబుల్‌గా సాగుతోందని, గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతుందన్నారు.

**గ్లోబల్ లీడర్‌గా భారత్**

సీఎం ట్రాన్స్‌మిషన్ నష్టాలు లేకుండా మైక్రో గ్రిడ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఏపీలో 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, వర్సిటీలు కలిసి పనిచేస్తే భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతుందనడంలో సందేహం లేదన్నారు. 2047 నాటికి 2.47 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఏపీ లక్ష్యమని పేర్కొన్నారు. 2047 నాటికి ఆర్థిక వ్యవస్థలో భారత్ అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తున్నామన్నారు. పెట్టుబడుల ద్వారా 23 లక్షల మందికి ఉపాధి కల్పన సాధ్యమన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో రెండో స్థానంలో ఉన్నామని, భవిష్యత్తులో అగ్రస్థానం మా లక్ష్యమని వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. భారత్ 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి చేపడుతోందని వివరించారు. ఏపీ 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుదుత్పత్తి చేయబోతోందన్నారు. దేశంలో తొలిసారి ఏపీలో సేకరించే విద్యుత్ యూనిట్ టారిఫ్ తగ్గిందని వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే 30 పైసలు తగ్గిందని, ఈ ఏడాది మరో 30 పైసలు తగ్గుతుందని తెలియజేశారు. ఐదేళ్లలో సేకరించే యూనిట్ విద్యుత్ ఖర్చు రూ.1.20 మేర తగ్గిస్తామన్నారు.

**ఆధ్యాత్మిక హబ్‌గా తిరుపతి**

తిరుపతిని ఆధ్యాత్మిక హబ్‌గా మార్చబోతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త' నినాదంతో ముందుకెళ్తున్నామని వివరించారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఆ లక్ష్యాన్ని రాబోయే రోజుల్లో సాధించబోతున్నామన్నారు. రాష్ట్రంతో సీఐఐ కలిసి పని చేయడం వల్ల జాతి నిర్మాణానికి దోహదపడుతుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. అమరావతిలో సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్‌కు అనుమతి ఇవ్వడం సంతోషకరమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. "భారతదేశం 2047 నాటికి రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందనుంది. గడచిన 24 నెలల్లో రాష్ట్రంలో 23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగాం. తద్వారా 23 లక్షల కోట్ల ఉద్యోగాల కల్పన అనేది సాధ్యమవుతుంది. భారత్ 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి చేపడుతోండగా, ఏపీ 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుదుత్పత్తి చేయబోతోంది. గూగుల్, ఏఐ డేటా ,సెంటర్ విశాఖపట్నం రానుంది. తద్వారా 50 బిలియన్? డాలర్ల పెట్టుబడులు రానున్నాయి. దీనికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం సైతం పూర్తయింది. దేశంలో తొలిసారి ఏపీలో సేకరించే విద్యుత్ యూనిట్ టారిఫ్ తగ్గిందని సగర్వంగా తెలియజేస్తున్నాను. ఇప్పటికే 30 పైసలు తగ్గింది, ఈ ఏడాది మరో 30 పైసలు తగ్గనుంది".

## శాంతి భద్రతల పరిరక్షణకే తొలి ప్రాధాన్యత

-మొదటిపేజీ తరువాయి

పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ భవనానికి సంబంధించి శిలాఫలకాన్ని ప్రారంభించిన మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర అనంతరం మొదటి అంతస్తులోని పోలీస్ స్టేషన్, రెండో అంతస్తులోని సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. రానున్న రోజుల్లో అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అనిత వివరించారు. గత ఐదేళ్లలో పోలీసులు కనీస సౌకర్యాలు లేకుండానే విధులు నిర్వర్తించారని కూటమి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున నూతన పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

"పోలీసు నియామకాల ప్రక్రియలో భాగంగా అభ్యర్థులతో పాటు తమ తల్లిదండ్రులను సైతం ఆహ్వానించి వారిని సైతం సత్కరించిన ఏకైన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వమేనని నేను మరోసారి ముక్తకంఠంతో తెలియజేస్తున్నాను. కనిపించని పోలీసు అంటే ఇన్?విజిబుల్? పోలీసింగ్ బలపడాలని ఆకాంక్షిస్తున్నాను. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అనుగుణంగా పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. రాష్ట్రంలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతలపై దృష్టి సారించాం. నేరాలు చేసినవారు ఎవరైనా నన్నెనరూ అంత తొందరగా పట్టుకోలేరని అనుకుంటారు. కానీ నేటి సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగిందంటే సీసీ కెమెరాలు, ట్రాకింగ్ వ్యవస్థ మొదలైన వాటి ద్వారా కొన్ని గంటల వ్యవధిలోనే వారిని అరెస్టు చేసే పరిస్థితులు ఇప్పుడు ఉన్నాయి. నేర నియంత్రణ, మహిళల భద్రత, మొదలైన వాటిపై కఠినంగా వ్యవహరిస్తాం"

"ఈ కంకిపాడు పోలీసు స్టేషన్ చాలా చిన్నగా మొదలై నేడు ఇంత పెద్దగా నిర్మాణం జరిగిందంటే అందుకు దాతల సహకారం ఎంతగానో ఉంది. అత్యంత ఆధునిక విధానాలను అవలంబించి ఈ భవన నిర్మాణం జరిగింది. శాంతిభద్రతలు అనేవి ప్రజలకు ఎప్పుడూ చేరువగా ఉండాలనే ఉద్దేశంతో పోలీసు వ్యవస్థ ఎంతో సమర్థంగా పనిచేస్తుంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే శక్తులను నియంత్రించేందుకు సాంకేతిక వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుంది. ఇటీవల సీఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో సైతం ప్రధానంగా ఈ అంశంపైనా సుదీర్ఘంగా చర్చ జరిగింది. హోంమంత్రి అనిత స్పష్టంగా చెప్తున్నారు. నేరప్రవృత్తి, నేరస్వభావం కలిగినవారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఒకవేళ ఏ ప్రదేశంలోనైనా దొంగ తిరుగుతున్నాడు అనే సమాచారాన్ని సైతం ట్రాకింగ్ వ్యవస్థ ద్వారా క్షణాల వ్యవధిలోనే తెలుసుకునే సౌకర్యం ఉంది. రాష్ట్రంలో అత్యుత్తమ పోలీసింగ్ ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆకాంక్ష. అందుకు అనుగుణంగా ఆ దిశగానే మేమంతా కృషి చేస్తున్నాం".

## గ్రామాల్లో బోర్ల తవ్వకాలు నిషేధం

**కడప :** ఏపీ ప్రభుత్వం కొత్తగా బోర్లు తవ్వకుండా నిషేధం విధించింది. మొత్తం 7 జిల్లాల్లోని 258 గ్రామాల్లో బోర్ల తవ్వకాలను నిషేధించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాకపోతే జనాల కోసం తాగునీటి అవసరాలకోసం మాత్రం బోర్లు వేసుకోవచ్చు. ఈ జిల్లాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోతుండటంతో ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. బోర్ల తవ్వకాలపై నిషేధం విధించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7 జిల్లాల్లోని 258 గ్రామాల్లో కొత్తగా బోర్ల తవ్వకాలను నిషేధించారు. ఈ 258 గ్రామాల్లో ప్రజల తాగునీటి అవసరాల కోసం చేతిబోర్లకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. మిగిలిన కొత్త బోర్లు తవ్వేందుకు, ఇసుక తవ్వకాలకూ అనుమతి లేదని ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రంలో భూగర్భ జలాలు అడుగంటటడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. బోర్లపై నిషేధం విధిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాకుళంలో 76, ప్రకాశంలో 91, పల్నాడులో 20, చిత్తూరులో 8, అనంతపురం జిల్లాలో 14, శ్రీసత్యసాయి జిల్లాలో 39, కడపజిల్లాలో 10 గ్రామాలు కలిపి మొత్తం 258 గ్రామాల్లో నీటి వినియోగం మోతాదుకు మించి ఉన్నట్లు అధికారులు గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు ఏపీ రైతులకు వ్యవసాయశాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది ముందస్తుగా నీటి విడుదల కారణంగా ముందుగానే, ఇప్పటి నుంచే ఖరీఫ్ సన్నద్ధతపై దృష్టి సారించాలన్నారు. ఈ మేరకు అన్ని జిల్లాల్లో వ్యవసాయ అధికారుల్ని ఆదేశించారు. వ్యవసాయశాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ జిల్లా వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కంటింజెన్సీ ప్లాన్‌తో ఎల్‌నినో ప్రభావం చూపే మెట్ట ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈసారి రైతులకు ముందస్తు నీటి విడుదలపై అవగాహన కల్పించాలని సూచించారు. అన్నదాతలు ముందుగానే పంట సాగు చేపడితే.. పంట కోత సమయంలో ప్రకృతి వైపరీత్యాల నుంచి తప్పించుకోవచ్చన్నారు. ప్రతి

# గండి క్షేత్రంలో వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి.

వేంపల్లె కదిలించే వార్త మే 11

ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి క్షేత్రంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ వీరాంజనేయస్వామి వారి కుంభాభిషేక మహోత్సవాలసందర్భంగా, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ పవిత్ర పర్వదినాన ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్సీకి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం వారు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ పవనపుత్రుడి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.భక్తులకు అసౌకర్యం కలగకూడ అధికారులకు సూచన తెలియజేశారు .దర్శనానంతరం ఎమ్మెల్సీ ఆలయ అధికారులతో మాట్లాడి, కుంభాభిషేక మహోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ మహోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీరు, క్యూలైన్ల నిర్వహణ మరియు ఇతర కనీస సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ తో పాటు పలువురు నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు. వీరిలో మాజీ ఎంపీటీసీ జీవి.రమణ, ఏమిరెడ్డి కృష్ణ రెడ్డి, డీవీ.సుబ్బారెడ్డి , గిడంగిపల్లి భాస్కర్ రెడ్డి , ఆర్ వి రమేష్ , పోతిరెడ్డి శివ,జనసేన నాయకులు డా.హరీష్ , నాగులగుట్ట పల్లి ఆంజనేయులు , నరసింహ రెడ్డి



, శివ రెడ్డి , భాను కిరణ్ , మహేష్ గారు, చైతన్య , జనసేన నాయకులు మల్లి , సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొని స్వామివారిని సేవించుకున్నారు.

# మంజూరైన నిధులు వాడుకోలేని అసమర్ధ ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం.

**- రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి.**
**- రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువయ్యాయి.**
**- బిజెపి పార్టీనే పరాన్నజీవి.**
**- ప్రజలు ప్రభుత్వాల మార్పు కోరుకుంటున్నారు.**
**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**

వేంపల్లె కదిలించే వార్త మే 11

కేంద్ర ప్రాయోజిత పథకాల కింద కేంద్ర ప్రభుత్వము విడుదల చేసిన నిధులను కూడా చంద్రబాబు ప్రభుత్వం వినియోగించలేకపోవడం దురదృష్టకరం, శోచనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు.సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిత పథకాల కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 14, 109 కోట్ల రూపాయలు విడుదల చేయగా అందులో కేవలం 7849 కోట్ల రూపాయలు మాత్రమే అనగా 55 శాతం నిధులు మాత్రమే ఖర్చు చేసింది అన్నారు.అదేవిధంగా 2025 – 26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాల కింద 113204 కోట్ల రూపాయలు విడుదల చేయగా అందులో కేవలం 3851యొక్క కోట్ల రూపాయలు అనగా 34 శాతం మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. చంద్రబాబు ప్రభుత్వం అసమర్ధతకు,చేతగానితనానికి ఇది నిదర్శనం.చంద్రబాబు ప్రభుత్వం అసమర్ధత వల్ల రాష్ట్రం నష్టపోతున్నదని తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు.

## శాంతి భద్రతలు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు రోజురోజుకు క్షీణిస్తున్నాయని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఏప్రిల్ 28వ తేదీన చిత్తూరు జిల్లా వీకోట లో ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డిని రౌడీషీటర్,స్మగ్లర్ తమీం దారుణంగా హత్య చేశాడు. కడప రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో కత్తులతో ప్రత్యర్థులు పెద్ద దస్తగిరిని హత్య చేశారు. మే 9వ తేదీన కడప నగరంలో అల్మాస్ పేట సర్కిల్లో మత ఘర్షణలు జరిగాయి. ఈ ఘర్షణలో కడప తాలూకా సిఐ నరసింహారాజుతోపాటు పలువురు సిబ్బందికి గాయాలయ్యాయి.నిందితుల వద్ద గంజాయి, డ్రగ్స్,ఇంజక్షన్లు దొరికాయి. పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో శనివారం మద్యం మత్తులో తండ్రి గణేష్ కొడుకు శామ్యూల్ను హత్య చేశాడు.ఇలాంటి సంఘటనలు ప్రతిరోజు అనేకం జరుగుతున్నాయి. 90 శాతం కేసుల్లో నిందితులు మద్యానికి, డ్రగ్స్ కు,గంజాయికి బానిసలు అయినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్ని ఆర్థిక వనరుగా భావిస్తుంది. ఒక వైపు తాగుబోతులను ప్రోత్సహిస్తూ మరొకవైపు శాంతి భద్రతలను ఉక్కు పాదంతో అనచి వేస్తానని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదం.



## రోడ్డు ప్రమాదాలు.

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. ఏటా దాదాపు 8750 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. దాదాపు 27 వేల మంది క్షతగాత్రులవుతున్నారు. నిర్లక్ష్యం, అతివేగం సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం,హెల్మెట్ ధరించకపోవడం,మద్యం సేవించి వాహనాలు నడపడం సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,ఇలాంటి అనేక కారణాలు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణ కోసం, తగ్గించడం కోసం కృషి చేయకపోవడం శోచనీయం.


## బిజెపి పార్టీనే పరాన్న జీవి.

కాంగ్రెస్ పార్టీని పరాన్న జీవి అని ప్రధానమంత్రి పేర్కొనడం హాస్యాస్పదం. ఆ మాటకొస్తే బిజెపి పార్టీనే పరాన్న జీవి అని తులసి రెడ్డి అన్నారు.కేంద్రంలో బిజెపి పార్టీకి సొంత మెజార్టీ లేదని,అటు తెలుగుదేశం పార్టీ,ఇటు జేడియు పార్టీపై ఆధారపడి పరాన్న జీవిగా కేంద్రంలో అధికారంలో ఉందని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు.

## మార్పు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధానమంత్రి చెప్పడం నిజమేనని తులసి రెడ్డి అన్నారు.వచ్చే లోక్సభ సార్వత్రిక ఎన్నికల్లో, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కూడా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తులసి రెడ్డి అన్నారు. కేంద్రంలో బిజెపిని మార్చి కాంగ్రెస్ను అధికారంలోకి తేవాలని,అదేవిధంగా రాష్ట్రంలో అటు టిడిపిని, ఇటు వైకాపాను మార్చి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తులసి రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్,ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మల్లెం విజయభాస్కర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి



చక్రయ పేట కదిలించే వార్త మే11

ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి క్షేత్రంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ వీరాంజనేయస్వామి వారి కుంభాభిషేక మహోత్సవాల సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ పవిత్ర పర్వదినాన ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్సీ కి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం వారు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ పవనపుత్రుడి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.భక్తులకు అసౌకర్యం కలగకూడదు – అధికారులకు ఎమ్మెల్సీ సూచించారు. దర్శనానంతరం ఎమ్మెల్సీ ఆలయ అధికారులతో మాట్లాడి, కుంభాభిషేక



మహోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ మహోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీరు, క్యూలైన్ల నిర్వహణ మరియు ఇతర కనీస సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ తో పాటు పలువురు నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు. వీరిలో మాజీ ఎంపీటీసీ సివి రమణ , ఏమిరెడ్డి కృష్ణ రెడ్డి , డి వి సుబ్బారెడ్డి , గిడంగిపల్లి భాస్కర్ రెడ్డి , ఆర్ వి రమేష్ , జనసేన నాయకులు హరీష్ , నాగులగుట్ట పల్లి ఆంజనేయులు , నరసింహ రెడ్డి , శివ రెడ్డి , భాను కిరణ్ , మహేష్ , చైతన్య , జనసేన నాయకులు మల్లి , సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొని స్వామివారిని సేవించుకున్నారు.

# ఎస్పీని కలిసిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి

**- అమాయకులపై కేసులు తొలగించాలని విజ్ఞప్తి**


కడప కదిలించే వార్త మే 11

కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ నచికేత్ విశ్వనాధ్ ఐపీఎస్ ని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిసింది.ఈ బృందంలో మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాషా,వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి మరియు సిఇసి సభ్యులు కె.సురేష్ బాబు ఉన్నారు.?ఈ సందర్భంగా ఈ నెల 9వ తేదీన కడపలో జరిగిన అవాంఛనీయ ఘటనపై వారు ఎస్పీతో సుదీర్ఘంగా చర్చించారు.సమావేశం అనంతరం నేతలు మీడియాతో మాట్లాడుతూ దశాబ్దాలుగా కడప నగరం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని,భవిష్యత్తులో కూడా అదే ప్రశాంత వాతావరణం కొనసాగాలని వారు ఆకాంక్షించారు.మొన్నటి ఘటనలో నాలుగు రోడ్ల కూడలి కావడంతో సహజంగానే ప్రజలు అక్కడ గుమిగూడారని,అయితే పోలీసుల విచారణలో కొంతమంది అమాయకులపై కూడా కేసులు నమోదయ్యాయని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అమాయకులను కేసుల నుండి మినహాయించాలని చేసిన వినతిపై ఎస్పీ సానుకూలంగా స్పందించినట్లు నేతలు తెలిపారు.తప్పు చేసిన వారిపై మాత్రమే కఠిన చర్యలు ఉంటాయి,మిగిలిన వారికి ఎటువంటి ఇబ్బంది కలగదు అని ఎస్పీ హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. ఇది చాలా సున్నితమైన విషయమని,ఈ ఘటనలో ఇతర శక్తుల ప్రమేయం గురించి అనవసరంగా మాట్లాడటం సరికాదని వారు సూచించారు.ప్రతి ఒక్కరూ సంయమనంతో,జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు.



# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు

పులివెందుల కదిలించే వార్త మే 11



పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండొ మెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పునరుద్ధరణకు బీటెక్ రవి భగీరథ ప్రయత్నం:

**- క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్**




లింగాల కదిలించే వార్త మే 11 లింగాల మండలంలోని గుణకనపల్లె, రామానుంతల పల్లె, చిన్నకుడాల గ్రామాల్లో అడుగంటిన భూగర్భ జలాల పునరుద్ధరణ కోసం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తన సొంత నిధులతో ఒక బృహత్తర ప్రాజెక్టును చేపట్టారు. పిబిసి పైపులైన్ ద్వారా వచ్చే నీటిని కొత్తగా వేసిన బోర్లలోకి పంపించడం ద్వారా భూగర్భ జలాలను రీఛార్జ్ చేసే వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ రైతుల సమస్యను వివరించగానే స్పందించిన బీటెక్ రవి యుద్ధ ప్రాతిపదికన ఈ పనులను ప్రారంభించారు. తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ స్వయంగా క్షేత్రస్థాయిలో ఉండి ఈ భగీరథ ప్రయత్నాన్ని పర్యవేక్షిస్తున్నారు. బీటెక్ రవి చేపట్టిన ఈ భగీరథ ప్రయత్నం విజయవంతం అయ్యితే ఆయా గ్రామాల రైతులకు సాగు, తాగునీటి సమస్యల నుండి శాశ్వత ఉపశమనం లభించనుంది.

# త్రాగునీటి సమస్యను పరిష్కరించండి.

**- భా.జ.పా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్.**



వేంపల్లె కదిలించే వార్త మే 11 వేంపల్లె మండలం బక్కనగారిపల్లెలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని భా.జ.పా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్ అన్నారు. ఈ మేరకు కడప జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భా జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ తో కలసి డిఆర్ఓ మల్లికార్జునుడు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత మూడు నెలలుగా త్రాగునీరు లేక మహిళలు,వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మంచినీటి కోసం దాదాపు ఒక కిలోమీటర్లు మేర నడిచి వెళ్లి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. జిల్లా అధికారులు త్వరగా స్పందించి మారుమూల గిరిజన ప్రాంతంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని డిఆర్ఓని కోరగా వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి జనతా వారిది కో కన్వీనర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా గవి మల్లేశ్వరుడికి మకర తోరణం సమర్పించిన భక్తుడు.

వేంపల్లె కదిలించే వార్త మే 11



వేంపల్లెలో జనమేజయుని కాలంలో వెలిసిన శ్రీ దుర్గా గవి మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ దుర్గాగవి మల్లేశ్వరుడికి మకర తోరణం భక్తుడు సమర్పించారని ఆలయ చైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. సోమవారం వేంపల్లెకు చెందిన ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు రాయవరం వెంకట సుబ్బారావు(సుబ్బు)

## శ్రీ దుర్గాగవి మల్లేశ్వరుడికి

రూ.20,000/–లు విలువ చేసే ఇత్తడి మకర తోరణం, అభిషేక ధారా పాత్రను ఆలయ అర్చకులు దుర్భాక ప్రసాద్ శర్మకు అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు దుశ్శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు.దాతల సహకారం మరువలేనిది అన్నారు.

# మాజీ కౌన్సిలర్ కోడి రమణ ధ్వజస్తంభానికి 56000 విరాళం

## - ఎంపీ చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులకు అందజేత



పులివెందుల కదిలించే వార్త మే 11

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం గ్రామ పరిధిలో శ్రీరాముల వారి ఆలయ ధ్వజస్తంభానికి మాజీ కౌన్సిలర్ కోడి రమణ 56 వేల రూపాయలు విరాళం ప్రకటించి ఎంపీ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా ఆ మొత్తాన్ని ఆలయనిర్వాకులకు అందజేశారు. సోమవారం జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందుల పర్యటనలో భాగంగా ఉదయం చిన్న రంగాపురం గ్రామ పరిధిలో ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు నూతన దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనగా ఎంపీ అవినాష్ రెడ్డి ఆహ్వానాన్ని స్వాగతిస్తూ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా శాస్త్రోత్రంగా కొనసాగినటువంటి ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలలో అవినాష్ రెడ్డి పాల్గొని ఆలయ ధ్వజస్తంభ ఏర్పాటు కోసం మాజీ కౌన్సిలర్ కోడి రమణ అందించినటువంటి విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి కోడి రమణ దాతృత్వాన్ని ప్రశంసిస్తూ గ్రామ ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైకాపా ప్రముఖులు చిన్న రంగాపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# క్రింది స్థాయి నాయకుల అభిప్రాయాలను ఆలకించండి

## - అభిమాన నాయకునితో చిన్నపాటి సమావేశం వెయ్యి ఏనుగుల బలాన్ని అందిస్తుంది

## - పులివెందుల టీడీపీ నేత వెంకట్రామిరెడ్డి విజ్ఞప్తి

పులివెందుల కదిలించే వార్త మే 11

సువిశాల తెలుగుదేశం పార్టీ కుటుంబంలోని క్రింది స్థాయి నాయకుల అభిప్రాయాలను ఆలకించే ప్రయత్నాలను పార్టీ అధినాయకులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విరివిగా చేపట్టాలని, వారు నిర్వహించే చిన్నపాటి సమావేశం పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని అందిస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పులివెందుల పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎం.వెంకట్రామిరెడ్డి పార్టీ అధిష్టానానికి ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. సోమవారం నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా తన అభిప్రాయాలను మీడియా ద్వారా పంచుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచ్చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూనే పార్టీ కార్యకర్తలు మరియు క్షేత్రస్థాయి నాయకుల ఆవేదనను ఆయన ఒక వీడియో సందేశం ద్వారా తెలియజేశారు.ప్రధాని మోదీ చంద్రబాబు నాయుడు నివాసానికి రావడం పట్ల కోట్లాది మంది టీడీపీ కార్యకర్తలు పండుగలా భావించారని వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు.ఇది టీడీపీ కుటుంబానికి దక్కిన అరుదైన గౌరవమని ఆయన కొనియాడారు.పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా,క్షేత్రస్థాయిలో కష్టపడిన సీనియర్ నాయకులను, కార్యకర్తలను అధిష్ఠానం పిలిచి మాట్లాడకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమను పిలిచి మాట్లాడిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇప్పుడు కూడా అదే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా సాధారణ సమయంలో కూడా తమలాంటి హార్డ్ కోర్ వర్కర్ల అభిప్రాయాలను వినాలని, అలా చేస్తే సమాజంలో తమకు గౌరవం పెరుగుతుందని ఆయన అన్నారు.కేవలం ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతోనే కాకుండా,ప్రతి నియోజకవర్గం నుండి 30-40 మంది సీనియర్ నాయకులను



పిలిపించి మాట్లాడాలని చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులకు విజ్ఞప్తి చేశారు. అధినేతతో మాట్లాడటం తమకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇస్తుందని, పదవుల కంటే గుర్తింపు ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీడీపీ కార్యకర్తల మనోగతాన్నితానువినిపిస్తున్నానని వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు.

# ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమాలలో ఎంపీ అవినాష్ రెడ్డి

## - ఘన స్వాగతం పలికిన స్థానిక నేతలు ప్రజలు





పులివెందుల కదిలించే వార్త మే 11

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పలు ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమాలలో పాల్గొనగా స్థానిక నేతలు మరియు ప్రజలు అవినాష్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఉదయం స్థానిక చిన్నరంగాపురం గ్రామం లో నూతన దేవాలయ ప్రతిష్ట అనంతరం పులివెందుల పట్టణం లోని మార్కెట్ యార్డ్ ( నూతన ఆర్టీసీ బస్ స్టాండ్)వద్ద శ్రీ ఆంజనేయ స్వామి నూతన ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు ఎంపీ అవినాష్ రెడ్డికి తీర్థప్రసాదాలు మరియు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ శుభ సమయాన ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమాలు మంచి పరిణామం అని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో మాజీ మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి , వైయస్ మదన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు మల్లెపు వరప్రసాద్, పులివెందుల పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ మాజీ కౌన్సిలర్ కోడి రమణ మరియు ఇతర వైకాపా నాయకులు, ఆలయ నిర్వాహకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈసెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన గీతికకు ఘన సత్కారం..

పులివెందుల కదిలించే వార్త మే 11

స్నేహిత అమృతహస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం అభినందనలు -- భవిష్యత్తుకు మార్గదర్శక సూచనలుిపులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్‌కు చెందిన మారుజోళ్ల శివశంకర్ రెడ్డి, చెన్న కేశవి దంపతుల కుమార్తె గీతిక రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈసెట్ పరీక్షలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి పులివెందుల పట్టణానికి గర్వకారణంగా నిలిచింది.2023 బ్యాచ్ పాలీసెట్‌లో ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థిని ఉన్నత స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కోచింగ్ అందించి, క్రమశిక్షణతో మార్గనిర్దేశం చేయడం జరిగింది. ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థిని కృషి ఫలితంగా ఈ అరుదైన విజయాన్ని సాధించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా గీతిక ను స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఓబుల్ రెడ్డి, వెంకటనారాయణ, రామకృష్ణయ్య, కృష్ణారెడ్డి, మహేశ్వర రెడ్డి, సుబ్బారెడ్డి, శివగంగాధర్ రెడ్డి, రామాంజనేయులు మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు ఘనంగా సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ విలువైన సలహాలు, సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# పురపాలక లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి

## - తూగుట్ల మధుసుధాన్ రెడ్డీ గారు





పులివెందుల కదిలించే వార్త మే 11 పులివెందుల పురపాలకల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ,రాష్ట్ర తెదేపా కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. గత కొన్ని నెలలుగా భాకరపురం జయమ్మ కాలనీ, రోడ్డు, డ్రైనేజీ లీకేజీ వాటర్ సమస్యల తో ఆ కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కాలనీ చుట్టూ 'ఒక చెత్తాచెదారాలు తదితర మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నామని ఆ కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకోవడంతో, సోమవారం మున్సిపల్ అధికారులతో మాట్లాడి డ్రైనేజీ సమస్య ను దగ్గర ఉండి క్లీన్ చేయించారు అక్కడ కావాల్సిన మౌలిక వసతులను వెంటనే ఆయన దగ్గర ఉండి వాటిని చేయించడం జరిగింది. దీంతో అక్కడున్న కాలనీవాసులు మధు అన్నా దృష్టికి తీసుకువెళ్తానే మాకు అన్ని ఆయన స్వయంగా వచ్చి వెంటనే చేయించడం జరిగిందని ఆ కాలనీవాసులు అన్నారు. కల్పించినందుకు. తూ గుట్ల మధుసూదన్ రెడ్డికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తుగుట్ల మధు మాట్లాడుతూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన అన్నారు. అంతేకాకుండా సమస్యలు లేని పురపాలకంగా లక్ష్యంగా ముందుకెళ్తున్నామని. ముఖ్యంగా నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు పురపాలకలోని సమస్యలు పరిష్కరించి దిశగా ముందుకు వెళ్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, మాబాష, మల్లికార్జున, కమలనాథ్,నరేష్, మహీ, సాయి, తదితరులు పాల్గొన్నారు

# వైకాపా నాయకునికి ఎంపీ అవినాష్ రెడ్డి పరామర్శ




వేముల కదిలించే వార్త మే 11

పులివెందుల నియోజకవర్గం వేముల మండలం భూమయ్య గారి పల్లెకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు శ్రీరామిరెడ్డి ని అనారోగ్య బారిన పడిన విషయం తెలుసుకొని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు. వైకాపా సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి అనారోగ్య పరిస్థితి తెలుసుకున్న ఎంపీ అవినాష్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి అధైర్యపడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి , జడ్పిటిసి సభ్యులు కోగటం భయపరెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్, రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు వల్లపు వరప్రసాద్ , మండల నాయకులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల పట్టణ లో నేడు కొన్ని ప్రాంతాలలో నీటి సరఫరా అంతరాయం

## - మున్సిపల్ కమిషనర్ సి.ముని కుమార్



పులివెందుల పులివెందుల కదిలించే వార్త మే 11:

పులివెందుల పట్టణ లో నేడు కొన్ని ప్రాంతాలలో నీటి సరఫరా అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ సి.ముని కుమార్ తెలిపారు.నేషనల్ హైవే పనుల కారణంగా నక్కపల్లి నుండి పట్టణానికి నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు.ఈ పైప్‌లైన్ మరమ్మతుల దృష్ట్యా నేడు పట్టణంలోని సీయోను పురం, బాకరపురము, గుంత బజార్,?నగరిగుట్ట,రాజీవ్ కాలనీ,?ఎస్ బి ఐ కాలనీ ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం కలగనుందని,మరమ్మతు పనులు పూర్తి చేసిన అనంతరం మే 13 (బుధవారం) నుండి యధావిధిగా నీటి సరఫరా జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ తెలిపారు.కావున ప్రభావిత ప్రాంతాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి, మున్సిపల్ సిబ్బందికి సహకరించవలసిందిగా కోరారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో కిషోర వికాస వేసవి శిబిరాలు.



వేంపల్లె కదిలించే వార్త మే 11

మహిళాభివఅద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిశోర వికాసం వేసవి శిబిరం కార్యక్రమంలో భాగంగా వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో వేంపల్లెలోని అంగన్వాడీ కేంద్రాల్లో కిశోర వికాసం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్సిడిపిఓ సునీత, సూపర్ వైజర్ స్వర్ణలత మాట్లాడుతూ యుక్త వయసు బాలికలు ఈ వేసవి ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కిషోర్ బాలికలు వేసవి ఎండల్లో బయట తిరగకుండా తమ సమయాన్ని వృధా చేసుకోకుండా ఈ శిబిరాలలో అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి చర్చా గోష్టులు, వివిధ సంస్కతిక కార్యక్రమాల్లో పాల్గన్నాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన చూసి రోడ్డుకు భూమి పూజ

## - ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి



కడప మే 11 కదిలించే వార్త

కడప నగరంలోని 34 డివిజన్లో ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ ప్రక్కన నూతన సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే మాధవరెడ్డి తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి భూమి పూజ చేశారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని ఎన్నో ఏళ్లకు రోడ్డుకు నోచుకోని వీధులన్నిటిని గుర్తించి నేడు రోడ్లు వేస్తున్నాం. అందులో భాగంగానే 60 లక్షల రూపాయలతో కెసి కెనాల్ కు ఆనుకొని రోడ్డు వేస్తున్నారని ప్రజలందరూ ఉపయోగపడే విధంగా ఉంటుంది. ప్రజలు కూడా తమ చెత్తను కాలువలో వేయకుండా పరిశుభ్రతను పాటించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మన్సూర్ ఆలీ, డైరెక్టర్లు శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వడ్డే రులకు చంద్రబాబునాయుడు పెద్దపేట..



కడప మే. 11 కదిలించే వార్త

రాష్టం లోని వద్దేరులకు మఖమంత్రి నారా చంద్రబాబునాయుడు 33.శాతం వద్దేరులకు కేటాంచి 50.శాతం పీజు లలో మినహాంపు కల్పించటం హార్చీనియమని వాడేరా సంగం జిల్లా అధ్యక్షులు దేరంగు శ్రీను, సింహాద్రి పేర్కొన్నారు. సోమవారం నగరం లోని వడ్డే ఓబన్న విగ్రహం వద్ద చంద్రబాబునాయుడు. పవన్కళ్యాణ్, నారా లోకేష్ చిత్ర పాటలకు పాలాభిచేకం చేశారు. ఈ సందర్బగా వారు మాట్లాడుతూ వడ్డ రుల అభివృద్ధి కి చంద్రబాబు చేస్తున్న సేవలకు ధన్యవాదలు తెలిపారు. పేజులల్లో. 50.శాతం ప్రకటస్తూ. జిఓ. పకటించడం హార్చానియమన్నారు ఈ జి ఓ. వాళ్ళ 30లక్షల మంది లో 70.శాతం వద్దేరులకు. అన్నివిధాలా మేలు జరుగుతుందన్నారు సహకారంచిన మ్మెల్యే. మాధవిరెడ్డి, శ్రేనివాసులరెడ్డికి ప్రతేకంగా ధన్యవాదములు. తెలిపారు. కార్యక్రమం లో బతల. లింగమూర్తి. వర్కింగ్. ప్రెసిడెంట్ శ్రీను, సుబ్రహ్మణ్యం, జానకిరామ్ గంప. శివ, గంప. వెంకటసుబ్బయ్య, గోగుల శ్రీను, ఈరన్న, వెంకటేష్, వెంకటరమణ, కుంట, శివ, వడ్డర, సంగం నాయకులు పెద్దతున్న పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సంతోషదాయకం.



**వేంపల్లె కదిలించి వార్త మే 11**

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కళయిక చాలా సంతోషదాయకమని రిటైర్డ్ హెచ్ఎం చిన్నప్పురెడ్డి పేర్కొన్నారు. సోమవారం 1999 – 2000 బ్యాంచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను స్థానిక జిల్లా పరిషత్ బాలికలలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా 1999–2000 విద్యా సంవత్సరంలో చదువు చెప్పిన గురువులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. పూర్వ విద్యార్థులు అందరూ ఒక చోట కలిసి వారి యోగ క్షేమాలను నేమరు వేసుకున్నారు. అలాగే పాత జ్ఞాపకాలను, స్నేహబంధాలను, నాటి అల్లరిని నేమరు వేసుకొని ఈ సమ్మేళనంలో, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకొని ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెచ్ఎం చిన్నప్పురెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అనేది మధురమైన జ్ఞాపకం అన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికి గురువులను గుర్తు పెట్టుకొని సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నేడు మనందరి జీవితంలో అత్యంత మధురమైన, భావోద్వేగ పూరితమైన రోజు అన్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత, పరుగుల జీవితం నుండి కాసేపు విరామం తీసుకొని బాల్యం, యవ్వనం అల్లరి చేసిన ఈ ప్రాంగణంలో మళ్లీ కలుసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. మనకు విద్యాబుద్ధులు నేర్పిన, మనల్ని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దిన గురువులను ఈ సందర్భంగా సన్మానించుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. జీవితంలో ఎక్కెడెక్కడో స్థిరపడినా ఇక్కడ కలిసినప్పుడు మనమందరం మళ్ళీ నాటి పాత విద్యార్థులమే అన్నారు. ఈ సమ్మేళనం మన బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. అనంతరం చదువు నేర్పిన రిటైర్డ్ హెచ్ఎం చిన్నప్పురెడ్డితో పాటు పలువురు ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్మాస్ పేట లో జరిగిన దుర్ఘటన ఖండిస్తున్నాం.

**- ఎమ్మెల్యే మాధవి రెడ్డి,**

**- టిడిపి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి**



**కడప మే 11 కదిలించే వార్త**

అల్మాస్ పేటలో జరిగిన మత ఘర్షణల వ్యవహారాన్ని ఖండిస్తున్నామని ప్రభుత్వ విప్ కడప శాసన సభ్యురాలు మాధవరెడ్డి తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం తమ నివాసము ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పని పాట లేని కొంతమంది దుష్టశక్తులు అసాంఘిక శక్తులతో కలిపి ఈ సంఘటన పాల్పడినరని వారి తెలిపారు. మతం అనేది పుట్టుకతోనే వస్తుందని ఆ మతాన్ని కొనసాగించడం వద్ద అనేది వ్యక్తి విశ్వాసంపై ఉంటుందని వారు తెలిపారు ఎన్నో ఏళ్ల నుంచి చేయలేని అభివృద్ధిని నేడు కూటమి ప్రభుత్వం శరవేగంగా కడపన అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే దుష్టశక్తులు తన పన్నాంగం పడి కడప బ్రాండ్ ను చెడగొడుతున్నారన్నారు. 300 మంది కలిసి ఇలాంటి దుర్ఘటన వలన అభివృద్ధి చెడగొడతామంటే ఎలా సాధ్యమవుతుంది వారందరిని ఏరి కోరి ప్రభుత్వం శిక్షిస్తుందని తెలిపారు. 14 ఏళ్ల వయసున్న యువకులు కూడా ఈ ఘర్షణలో పాల్గొని అన్యాయంగా శిక్షణ అనుభవిస్తున్నారని వారు తెలిపారు యువకులకు మత్తుమందు గంజాయి అలవాటు చేయించి వారి ద్వారా ఇలాంటి పనులు చేయుటకు ఎగదొస్తున్నారని వారు తెలిపారు కడపలో వారానికి ఒకసారి ప్రజా దర్బారు మన కడప స్వచ్ఛ కడప సిసి రోడ్ల నిర్మాణం ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజల దగ్గరికి వెళ్లి అమలు చేస్తుంటే గిట్టను వారు పని పాట లేనివారు ఇలాంటి పనులు చేస్తున్నారని వారు తెలిపారు. కడప అనేది వెంకటేశ్వర స్వామి తొలి గడప అని హిందువులకు పెద్ద దర్గా ఎంతో మహిమగలదని ముస్లింలకు మరియాపురం చర్చి ఎంతో ప్రసిద్ధిగా లేదని క్రైస్తవులకు విశ్వాసం ఉండడం వలన ఎంతో ఆధ్యాత్మికతను కలిగి ఉందని అందరి మధ్య సోదర భావం ఉంటే కొంతమంది వేరే రాష్ట్రాల నుంచి వచ్చి గల్ఫ్ దేశాల నుంచి కూడా ఎస్ఎంఎస్ ల ద్వారా పెంచి పోషిస్తున్నారని వారందరిని ప్రభుత్వం పట్టుకొని కఠినంగా శిష్యతోందని ప్రజలకు ఎలాంటి అడ్డంకులు సృష్టించిన వారు ఎంతటి వారైనా సరే ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మన్సూర్ ఆలీ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలెంపల్లి సుబ్బారెడ్డి,మాజీ కార్పొరేటర్ సుబ్బారెడ్డి, రంజిత్ రాణి తదితరుల నాయకులు పాల్గొన్నారు.

# బైకును ఢీకొన్న బొలెరో వాహనం..యువకుడు మృతి

**పులివెందుల క్రైమ్ కదిలించే వార్త మే 11**

పులివెందుల కదిరి రోడ్డులో ఎస్సీ ఎస్సార్ ఫంక్షన్ హాల్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని అరటికాయల బొలెరో వాహనం ఢీకొనడంతో గిద్దలూరు భరత్ (20 )అనే యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది .పోలీసుల కథనం మేరకు వెలమవారిపల్లెకు చెందిన గిద్దలూరు భరత్, పులివెందుల ఇస్లాంపురం కు చెందిన ఆసిఫ్ లు ఏపీ 40 కే డబ్ల్యూ 9793 ద్విచక్ర వాహనంలో వెలమవారిపల్లెకు వెళు తుండగా కదిరి రోడ్డు ఎస్సీ ఎస్సార్ కళ్యాణమండపం సమీపంలో ఉన్న కాలువ వద్దకు రాగానే కదిరి వైపు నుంచి పులివెందుల వైపుకు అతి వేగంగా వస్తున్న ఏపీ 39 యు ఎం 2011 నంబరుగల బొలెరో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో భరత్ కు తలకు తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జయింది. ఈ విషయం గమనించిన స్థానికులు గాయపడిన యువకులను ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. భరత్ ను పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆసిఫ్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. యువకుడి మృతితో వెలమవారిపల్లెలో విషాదం చోటుచేసుకుంది.

మృతి చెందిన భరత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. భరత్ సోదరుడు శివ శశాంక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### యువకుడి ప్రాణం తీసిన బొలెరో అతివేగం

బొలెరో వాహనం డ్రైవర్ అతి వేగంగా నడపడం వల్లనే భరత్ అనే యువకుడు మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. అతివేగం ప్రమాదకరమని ట్రాఫిక్ పోలీసులు, అధికారులు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించినప్పటికీ అతివేగంతో వాహనాలు నడపడం వల్ల ఎన్నో ప్రమాదాలు గాలిలో కలిసి పోతున్నాయి. అతివేగంగా నడిపే వాహన దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# నగరపాలక సంస్థకు 40వినతులు. ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.

**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 11 మే** తిరుపతిలోనగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 వినతులు వచ్చాయని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 26మంది వినతులు సమర్పించగా, 12మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా సామవాయి మార్గం రైల్వే గేట్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని, ఈట్ స్ట్రీట్ వద్ద మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, చెట్లు ఎండిపోకుండా నీరు పట్టాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, నగరంలో రోడ్డుకు అడ్డంగా కడుతున్న ఫ్లెక్సీ లకు అనుమతి ఇవ్వరాదని, ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తున్న తోపుడు బండ్లు తొలగించాలని, గొల్లవాణిగుంట, పూలవాణి గుంట పట్టా భూమిలోకి నీరు రాకుండా కరకట్ట ఏర్పాటు చేయాలని, వినాయకసాగర్ లోని స్విమ్మింగ్ పూల్ కు వెళ్లేందుకు ఎంట్రీ ఇబ్బందిగా ఉంది, మరో మార్గం ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీలు తదితరులు ఉన్నారు.



# తాతయ్యగుంట గంగమ్మ కు సారెను సమర్పించిన శ్రీ శక్తి పీఠాధీశ్వరీ పూజ్యశ్రీ రమ్యానంద భారతీ

**తిరుపతి కదిలించే వార్త 11 మే** తిరుపతిలోసనాతన ధర్మ పరిరక్షణ, శక్తి ఉపాసన, భక్తి మార్గ ప్రచారంలో నిత్యం నిమగ్నమై ఉన్న మంత్రమహేశ్వరీ శ్రీ శక్తి పీఠాధీశ్వరీ పూజ్యశ్రీ శ్రీ రమ్యానంద భారతీ మహాస్వామిని సోమవారం తిరుపతిలోని ప్రసిద్ధ గ్రామదేవతల ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దివ్య దర్శన యాత్ర భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. ముందుగా తాళ్లపాక పెద్ద గంగమ్మ అమ్మవారి దర్శనం తొలుత అమ్మవారి అక్కగా భక్తులు విశ్వసించే పవిత్రక్షేత్రమైన తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయానికి విచ్చేసిన పూజ్యశ్రీ మాతాజీ వారు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని శాస్త్రోక్త పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పవిత్ర పట్టు వస్త్రాన్ని (సారె) సమర్పించి తమ భక్తి సమర్పణను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీమతి వేదవతి గారు పూజ్యశ్రీ మాతాజీ వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం తిరుపతి ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన శ్రీ తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారిని పూజ్యశ్రీ మాతాజీ వారు దర్శించుకున్నారు. వేద మంత్రోచ్చారణల మధ్య విశేష పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్ర సమర్పణ చేశారు. భక్తుల శ్రేయస్సు, లోకక్షేమం, ధార్మిక చైతన్యం విస్తరించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ జయకుమార్ పూజ్యశ్రీ మాతాజీ వారికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ప్రతినిధులు, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో సేవలందించారు. గ్రామదేవతల అనుగ్రహంతో సమాజంలో ధర్మం, శాంతి, ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరించాలి" అని పూజ్యశ్రీ మాతాజీ వారు ఆశీర్వచనం అందించారు



# కారుణ్య ఫౌండేషన్లో అన్నదాన కార్యక్రమం



కడప మే 11 కదిలించే వార్త కాంగ్రెస్ పార్టీ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు,కడప మొబైల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చెప్పలి పుల్లయ్య జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం సోమవారం నిర్వహించారు.అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ వృద్ధాశ్రమాన్ని నడిపిస్తున్న కారుణ్య ఫౌండేషన్ ఫౌండర్ అనూష ని అభినందించారు.ప్రజా సేవ చేస్తూ వృద్ధులకు ఆశ్రయాన్ని కల్పించినందుకి ధన్యవాదాలు తెలియజేశారు.కారుణ్య ఫౌండేషన్ ఎప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుల్లయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కడప జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడు బిల్లా నవీన్ ని సన్మానించిన

**- ఎమ్మెల్యే మాధవి రెడ్డి**

**- టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి.**




కడప మే. 11 కదిలించే వార్త

కడప జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమితులైన బిల్లా నవీన్ ని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి రెడ్డి, టీడీపీ జోనల్ కో–ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా నవీన్ కి వారు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసే సేవలు ప్రజలకు మరింత ఉపయోగపడాలని, వారి రాజకీయ, సామాజిక ప్రయాణం విజయవంతంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా 4వ రోజు గండి ఆలయ మహా కుంభాభిషేకం మహోత్సవాలు.





వేంపల్లె కదిలించే వార్త మే 11

రాయలసీమ జిల్లాలోని ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలో వెలిసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆంజనేయ సహస్ర నామ నాగవల్లి దళార్చన ఘనంగా నిర్వహించినట్టు ఆలయ డిప్యూటీ కమిషనర్ పట్టం గురు ప్రసాద్ ఆలయ పాలకమండలి చైర్మన్ వెంకటస్వామి తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి ఉప ప్రధాన అర్చకులు రాజస్వాములు అనేతృతంలో వాస్తవాల్లో భాగంగా నాలుగ వ రోజు ఆంజనేయ సహస్రనామ నాగవల్లి దళార్చన పూజ నిర్వహించినట్లు తెలిపారు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఏర్పాటుచేసిన యాగశాలలో హోమాలు, మహా మంగళహారతి ఇతర పూజలు నిర్వహించారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతుంది

**- ప్రిన్సిపాల్ నాగేంద్ర**



వేంపల్లె వదిలించే వార్త మే 11 ప్రపంచంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో సాంకేతిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ట్రిపుల్ ఐటీ కంప్యూటర్ విభాగం అధిపతి డా.రత్నకుమారి మాట్లాడుతూ శాస్త్రీయ ప్రయోగాలు మానవాళి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయని, వీటి ఫలితాలను అనుభవించేలా చూడాల్సిన బాధ్యత ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, అధ్యాపకులు సైపుద్దిన్, ఓబుల్ రెడ్డి, కిరణ్మయి, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, రాజారెడ్డి, గంగాధర్, నాగలక్ష్మిదేవి, మల్లేశ్వరమ్మ, మాధవరావు, రేష్మా తదితరులు పాల్గొన్నారు.

## కమల్ అమృత్ వాణి- 133 శ్లోకం



ప్రేమవాక్యప్రయోగేన శత్రురపి మిత్రతాం ప్రజేత్ ।
కఠోరవచనం నిత్యం స్నేహభంగకరం భవేత్ ॥

తాత్పర్యం. ప్రేమతో మాట్లాడితే శత్రువు కూడా మిత్రుడవుతాడు. కఠిన మాటలు సంబంధాలను చెడగొడతాయి. మృదువైన మాటలు హృదయాలను గెలుస్తాయి. మాటలలో మాధుర్యం ఉండాలి .ప్రేమే బంధాలను బలపరుస్తుంది. కోపం దూరాన్ని పెంచుతుంది. సౌమ్యత జీవన సౌందర్యం. మాటలే సంబంధాలకు పునాది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## గంగ జాతరలో భాగంగా అన్నా కాంటీన్లకు సెలవు.ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 11 మే

తిరుపతి ప్రజల ఆరాధ్య దైవం తాతయ్యగుంట గంగమ్మ జాతర సందర్భంగా నగరంలోని అన్న కాంటీన్లకు సెలవు ప్రకటించినట్లు నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ప్రజలందరూ మంగళవారం గంగజాతర సంబరాల్లో ఉన్న కారణంగా అన్న కాంటీన్లకు సెలవు ఇస్తున్నట్లు తెలిపారు. బుధవారం నుండి అన్న కాంటీన్లు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆడి. వరాలమ్మ మృతి పట్ల తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సంతాపం.




తిరుపతి రూరల్ కదిలించే వార్త 11

మేచంద్రగిరి నియోజకవర్గంలో రామచంద్రపురం మండలం మాజీ ఎంపీపీ, స్వర్గీయ ఆడి. రామకృష్ణ రెడ్డి ధర్మపత్ని శ్రీమతి ఆడి. వరాలమ్మ ఆకస్మికంగా మరణించడం పట్ల తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపం వ్యక్తం చేశారు. తన పెద్దమ్మ ఆడి వరాలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మే 12న టీటీడీ స్థానిక ఆలయాల్లో వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

### - ప్రత్యేక అభిషేకాలు భక్తిశ్రద్ధలతో హనుమంత వాహనసేవలు




తిరుపతి కదిలించే వార్త 11 మే

తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయం, శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయాలతో పాటు టీటీడీకి చెందిన ఇతర అనుబంధ ఆలయాల్లో మే 12న హనుమజ్జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. శరణాగత భక్తికి, అచంచల శ్రీరామ సేవకు ప్రతీకగా నిలిచిన శ్రీ ఆంజనేయస్వామివారి జయంతిని టీటీడీ ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వాహనసేవలు నిర్వహించనున్నారు.

### తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో

తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయంలో మంగళవారం హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నారు.

ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు శ్రీ ఆంజనేయస్వామివారి మూలవర్లకు, శ్రీ సీతారామలక్ష్మణుల ఉత్సవర్లకు విశేష అభిషేకం నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల వరకు హనుమంత వాహనసేవ భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తనుంది.

### శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయానికి ఎదురుగా ఉన్న ఎదురు ఆంజనేయస్వామివారి ఆలయంలో ఉదయం 8 గంటల నుండి 8.30 గంటల వరకు శ్రీ ఆంజనేయస్వామివారి మూలవర్లకు ప్రత్యేక అభిషేకం నిర్వహించనున్నారు.

### అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో

అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయంలో ఉదయం 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు శ్రీ ఆంజనేయస్వామివారి మూలవర్లకు అభిషేకం నిర్వహించనున్నారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో...ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయంలో హనుమజ్జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు శ్రీ సంజీవరాయస్వామివారి మూలవర్లకు, శ్రీ సీతారామలక్ష్మణుల ఉత్సవర్లకు విశేష అభిషేకం నిర్వహిస్తారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని టీటీడీ కోరింది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 318 అర్జీలు

### - ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి

### - జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 11 మే

తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో డి.ఆర్.ఓ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డి.ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్ మాండ్, అనురాధ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు:లి రెవెన్యూ -185, సెర్ప్ -7, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- 5, హోమ్- 17, పంచాయతీరాజ్- 29, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్- 2, సర్వే అండ్ ల్యాండ్ -17, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ -1,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ -4, రూరల్ వాటర్ సప్లై -2, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ -2, బిసి వెల్ఫేర్ -1, విద్యుత్ శాఖ -5, ఆర్టీసి -1, సివిల్ సప్లై -4, తుడా -5, ఎస్. వి. యూనివర్సిటీ - 2, స్కూల్ ఎడ్యుకేషన్- 7, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ -10,జల వనరుల శాఖ -5, ఆర్ అండ్ బి - 1, టి టి డి -1, ఏ పి ఐ ఐ సి -1, సాంఘిక సంక్షేమ శాఖ- 1, అటవీ శాఖ -1, విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ -1, సమగ్ర శిక్ష అభయాన్ -1, 318 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని నీ కలిసిన కడప ఎంపీ

### - నేషనల్ హైవే అధికారులతో సమస్యల పరిష్కారానికి ఎంపీ కృషి

### - వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి





తొండూరు కదిలించే వార్త మే 11

తొండూరు మండలం తేలూరు గ్రామంలో శ్రీరాముల దేవాలయం పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న ఎంపీ అవినాష్ రెడ్డిని సోమవారం బి వి.ఎస్.ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని బివి సుబ్బారెడ్డి తన గ్యారేజ్ వద్ద ఎంపీ అవినాష్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్యారేజ్ లోని ఆయన కార్యాలయంలో ఎంపీ అవినాష్ రెడ్డిని దుశాల్వాతో సత్కరించి స్వామివారి విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు నుండి వస్తున్న నేషనల్ హైవే రోడ్డు తన గ్యారేజ్ వద్ద ట్రాన్స్పోర్ట్ లారీలు గ్యారేజీలోకి వచ్చేందుకు వీలు లేకుండా పూర్తిగా రోడ్డు వేసి సైదాపురం వద్ద మలుపు పెట్టడం జరిగిందని ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఇక్కడే గ్యారేజీలకు లారీలు వచ్చేందుకు వీలుగా మలుపు పెట్టాలని ఆయనను కోరగా వెంటనే ఆయన నేషనల్ హైవే అధికారులతో శరవాణిలో వారికి సమస్యను తెలియజేసి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ విషయం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నకు తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. అందువల్ల ఈ విషయం పై స్పందించి లారీలు గ్యారేజ్ కు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులు తో మాట్లాడారు అనంతరం ఆయన బివి సుబ్బారెడ్డి తో పది నిమిషాల పాటు పలు సమస్యలపై చర్చించారు. 2029 ఎన్నికలలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా బి వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు శక్తివంచన లేకుండా, పార్టీ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఎంపీ అవినాష్ రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా తన గ్యారేజ్కి ఎంపీ అవినాష్ రెడ్డి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ తేలూరు మాజీ సర్పంచ్ రామ సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు చంద్ర ఓబుల్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మన్మధ రెడ్డి,లక్ష్మిరెడ్డి ఇంద్ర కిరణ్ రెడ్డి, సుకుమార్ రెడ్డి, రాఘవరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో తొలిసారి జిల్లాకు మంత్రి నారా లోకేష్

### - మంత్రి లోకేష్ పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు

### - అనంతలో ఈనెల 15న కార్యకర్తలతో సమావేశం

### - ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి, అధ్యక్షుడు పూలనాగరాజు

### - మంత్రి నారా లోకేష్ పట్టు వదలని విక్రమార్కుడన్న ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం, కదిలించే వార్త, మే 11 :** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో మంత్రి నారా లోకేష్ తొలిసారి అనంతపురం జిల్లాకు రానున్నారు. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో చేస్తున్నారు. నగరంలోని మైత్రివనం సమీపంలో ఉన్న గల్లా టౌన్ షిప్ లో ఈనెల 15న ఆయన కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా ఈనెల 14, 15 తేదీల్లో మంత్రి లోకేష్ వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో తొలిసారి జిల్లాకు వస్తున్న నేపథ్యంలో భారీగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాకు జీవనాడి లాంటి ఆర్డిటికీ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ చేయించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ చాలా కీలకపాత్ర పోషించారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా హోం మంత్రి అమిత్ షా వద్దకు వెళ్లి ఆర్టీటి గురించి చర్చించారన్నారు. ఆ తర్వాత పట్టు వదలని విక్రమార్కుడిలా మంత్రి లోకేష్ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ చేయించారన్నారు. ఆయన తండ్రికి తగ్గ తనయుడు నిరూపించుకున్నారన్నారు. ఇందుకు మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా ఆరోజు కృతజ్ఞతలు కూడా తెలుపుతామని ఎమ్మెల్యే వివరించారు. 15వ తేదీ సుమారు 1500 మంది నాయకులు, కార్యకర్తలతో మంత్రి లోకేష్ సమావేశం నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని అంశాలు చర్చించనున్నట్లు తెలిపారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నారా లోకేష్ పార్టీకి కూడా అంతే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆర్డిటికీ ఎఫ్.సి.ఆర్.ఏ చేయించిన ఘనత మంత్రి లోకేష్ కే దక్కుతుందన్నారు. ఆయన పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులంతా కష్టపడి పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, సంగా తేజస్విని, సిమెంట్ పోలన్న, టిడిపి సీనియర్ నాయకుడు గడ్డం సుబ్రహ్మణ్యం, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, టిడిపి జిల్లా మీడియా కో ఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, మాజీ మేయర్ స్వరూప, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దిన్, టిడిపి నాయకులు రాయల్ మురళి, షకీల్ షఫీ, కొండవీటి సుధాకర్ నాయుడు, రామలింగా రెడ్డి, రాజారావు, సరిపుటి రమణ, డిష్ నాగరాజు, సాకే లక్ష్మీనరసింహ, సింగవరం రవి, సైఫుద్దీన్, పొట్లూరి కేశవ నాయుడు, సుధాకర్ యాదవ్, గోపాల్ గౌడ్, మణిరవి, బోయపాటి బాలప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సమ్మర్ క్యాంపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

- ఉదయం 6 గంటలకే పీటీసీ మైదానానికి వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే
- గత ప్రభుత్వంలో ఎక్కడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదన్న ఎమ్మెల్యే
- పీటీసీలో జిమ్ పరికరాలతో ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్న ఎమ్మెల్యే










**అనంతపురం, కదిలించే వార్త, మే 11** :అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమ్మర్ క్యాంపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత కొన్ని రోజులుగా ప్రభుత్వం, శాప్ ఆధ్వర్యంలో పీటీసీ మైదానంలో వేసవి శిక్షణ శిబిరాలు నడుస్తున్నాయి. వీటిని సోమవారం ఉదయం 6 గంటలకే ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. శిక్షణ శిబిరాలకు ఎంతమంది విద్యార్థులు హాజరవుతున్నారు. కోచ్ లు సరిగా వస్తున్నారా లేదా వంటి అంశాల గురించి ఆరా తీశారు. కాసేపు పిల్లలతో మాట్లాడుతూ సరదాగా ఆటలాడారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి ఈ శిబిరాలను ఏర్పాటు చేసిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పిటిసిలో వాకింగ్ చేస్తున్న వాకర్స్, యోగా చేస్తున్న వారితో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడారు. పిటిసిలో ఉన్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న జిమ్ లో పరికరాలు దెబ్బతిన్నాయని.. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వాటిని త్వరలోనే మరమ్మతులు చేయడం లేదా కొత్త వాటిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలన్న ఉద్దేశంతో సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేసిందని చెప్పారు. గత ప్రభుత్వంలో ఇలాంటి కార్యక్రమాలు ఎక్కడా కనిపించలేదని విమర్శలు చేశారు. అవినీతి తప్ప ప్రజలు విద్యార్థుల గురించి ఆలోచించిన పాపాన పోలేదన్నారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం కోసం ఇలాంటి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తోందని చెప్పారు. మైదానంలో ప్రస్తుతం 3వేలమంది ప్రతిరోజు వాకింగ్, యోగా వంటివి చేస్తున్నారన్నారు. ఇక్కడ సౌకర్యాలు మరింత మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## అనంతపురం ప్రజలకు శుభవార్త: గుంతకల్లు

## - మార్కాపూర్ రోడ్ మధ్య నూతన పాసింజర్ రైలు ప్రారంభం

- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మరియు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కృషికి ఫలితం గుంతకల్లు--మార్కాపూర్ రైలు మంజూరు
- మే 12వ తేదీన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా రైలు ప్రారంభోత్సవం
- ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన కేంద్ర రైల్వే శాఖకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఎంపీ అంబికా..




అనంతపురం, కదిలించే వార్త, మే 11 :

అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికను నెరవేరుస్తూ, కేంద్ర రైల్వే శాఖ గుంతకల్లు మరియు మార్కాపూర్ రోడ్ స్టేషన్ల మధ్య నూతన రోజువారీ పాసింజర్ రైలు (నెం. 57407/57408) మంజూరు చేసింది. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మరియు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి నిరంతర కృషి ఫలితంగా నేడు ఈ రైలు మంజూరైనది. ఈ సందర్భంగా ఆయన కేంద్ర రైల్వే శాఖకు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ నూతన రైలు సేవలను మే 12న ఈ రైలును గుంతకల్లు రైల్వే స్టేషన్ లో ఈ రైలు సేవలను ఎంపీ అంబికా జెండా ఊపి ప్రారంభించనున్నారు. మే 13 నుండి మార్కాపూర్ రోడ్ నుండి, మే 14 నుండి గుంతకల్లు నుండి ఈ రైలు రెగ్యులర్ సర్వీసులు ప్రతిరోజూ అందుబాటులోకి రానున్నాయి. రైలు నెం. 57407 (గుంతకల్లు – మార్కాపూర్ రోడ్): ప్రతిరోజూ సాయంత్రం 5:30 గంటలకు గుంతకల్లులో బయలుదేరి, రాత్రి 11:30 గంటలకు మార్కాపూర్ రోడ్ చేరుకుంటుంది. రైలు నెం. 57408 (మార్కాపూర్ రోడ్ – గుంతకల్లు): ప్రతిరోజూ తెల్లవారుజామున 04:30 గంటలకు మార్కాపూర్ రోడ్‌లో బయలుదేరి, ఉదయం 10:30 గంటలకు గుంతకల్లు చేరుకుంటుంది."మన ప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం, ముఖ్యంగా నంద్యాల మరియు మార్కాపూర్ వెళ్లే సామాన్య ప్రజల కోసం ఈ రైలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. రైల్వే అధికారులతో మరియు కేంద్ర మంత్రులతో నిరంతరం సంప్రదింపులు జరిపి ఈ సర్వీసును సాధించుకోవడం సంతోషంగా ఉంది. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదలకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం" అని ఎంపీ అంబికా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి, మన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న కి మరియు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ కి ఎంపీ అంబికా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రయాణికులందరూ ఈ నూతన రైలు సేవలను వినియోగించుకోవాలని కోరడమైనది.

# జలధార - జలహారతి కార్యక్రమం కింద మంజూరైన పనులను వెంటనే మొదలుపెట్టాలి

**- : వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**






**అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, మే 11 :**

– జలధార – జలహారతి కార్యక్రమం కింద మంజూరైన పనులను వెంటనే మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), సెన్సెస్, ఎన్ఆర్ఈజిఏ, జలధార, పీఎం సూర్య ఘర్, అగ్రికల్చర్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఓలు, సంబంధిత శాఖల మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జలధార – జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో 32 మండలాల పరిధిలో 4,093 పనులను గుర్తించడం జరగగా, 1,478 పనులు మంజూరు కావడం జరిగిందని, ఇందులో 188 పనులు గ్రౌండింగ్ కావడం జరగగా, 1,293 పనులు గ్రౌండ్ చేయాల్సి ఉందని, మంజూరైనా మొదలుకాని పనులను వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. మంజూరైన ప్రతి ఒక్క పని మొదలు కావాలన్నారు. వందరోజుల జలధార – జలహారతి కార్యక్రమంలో 35 రోజులు పూర్తి కాగా, ఇంకా 65 రోజులు ఉన్నాయని, పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. వాటర్ కన్జర్వేషన్ స్ట్రక్చర్స్ కు సంబంధించి ప్రతి గ్రామ పంచాయతీకి 15 పనులను మంజూరు తీసుకోవాలని, ప్రతి వారం రెండు పనులను పూర్తి చేయాలన్నారు. వాటర్ కన్జర్వేషన్ పనులకు సంబంధించి 67 వేల పనులను నాలుగు రోజుల్లోగా తప్పనిసరిగా తనిఖీలు చేయాలని, వాటిలో ఏవైనా పునరుద్ధరణ, డీసిల్టింగ్ చేయాలంటే ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తనిఖీలు పూర్తి చేయాలని ఆదేశించారు. కూలీల హాజరుకు సంబంధించి ప్రతిరోజు ఒక లక్ష మంది కూలీలు పనులకు వచ్చేలా చూడాలని, ఇందుకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు ఈరోజు, రేపు చేయించాలని, ఉపాధి పనులు చేసే చోట షేడ్ లు ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు మాత్రమే పనులు చేయించాలన్నారు.– వ్యవసాయానికి సంబంధించి ఎల్.నినో వల్ల పిఎండిఎస్ (ప్రీవ-వీశీఅంశీశీఅ ఐతీఏ రాశీఉఐఅస్త్ర) పద్ధతిలో విత్తనాలు వేయించేలా చూడాలని, ఈ పద్ధతిలో విత్తనాలను నాటడం ద్వారా తక్కువ వర్షపాతంతో కూడా పంటలు పండుతాయని, వర్షాభావ పరిస్థితుల్లో పిఎండిఎస్ పై రైతులకు క్షేత్రస్థాయికి వెళ్లి వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రెండు లక్షల ఎకరాల్లో ఈ యాక్టివిటీని చేపట్టేలా చూడాలన్నారు. అలాగే హార్టికల్చర్ పంటలైన కూరగాయలు, పండ్ల తోటలను డ్రిప్ విధానంతో సాగయ్యేలా ప్రోత్సహించాలని, పెరిగిన పంటల వివరాలను ఈ–పంటలో నమోదు చేయాలన్నారు. సెన్సెస్ యాక్టివిటీలకు సంబంధించి ఇప్పటివరకు 25 శాతం పూర్తి కావడం జరగగా, తహసీల్దారులు ప్రతిరోజు 5 శాతం ఎన్రోల్మెంట్ చేయించాలని, ఈవారం పూర్తయ్యేలోపు 60 శాతం పూర్తయ్యేలా చూడాలని, ఈ కార్యక్రమంపై సీరియస్ గా దృష్టి సారించాలన్నారు. టైంలైన్ ప్రకారం తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సెన్సెస్ కార్యక్రమాన్ని చేపట్టాలని, ప్రతిరోజు ఎంత శాతం పూర్తయింది అనే దానిపై వివరాలు అందజేయాలని, సెన్సెస్ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కార్యక్రమాలకు సంబంధించి జి.ఎస్.డబ్ల్యు.ఎస్ మండల అధికారి సచివాలయాలను తనిఖీ చేయాలని, చేయకపోతే చర్యలు తీసుకుంటామని, ప్రతి వారం మూడు తనిఖీలు చేయాలన్నారు. ఎంపీడీవోలు, తహసిల్దార్లు కూడా గ్రామాలకు వెళ్ళినప్పుడు సచివాలయాలను తనిఖీ చేయాలని, సిటిజన్ ఈ కేవైసీపై దృష్టి పెట్టాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ పూర్తిగా నమోదయ్యేలా చూడాలన్నారు. పీఎం సూర్య ఘర్ కింద ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సోలరైజేషన్ కి సంబంధించి పురోగతి తక్కువగా ఉందని, లక్ష్యానికి అనుగుణంగా యూనిట్లను ఇన్స్టాల్ చేయించాలని, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రోజుకు 145, మిగతా వారికి వారానికి 250 యూనిట్లను ఇన్స్టాల్ చేయించాలని, వాటికి సంబంధించి తనిఖీలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి ఈనెల గ్రీన్ ఎంటర్ప్రైజెస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించాలని, స్వచ్ఛరథంకు సంబంధించి ప్రాపర్ షెడ్యూల్ ఇవ్వాలని, దీనిపై అవగాహన పెంచాలన్నారు. హీట్ యాక్షన్ ప్లాన్ కి సంబంధించి ప్రస్తుతం ఎక్కువ ఉష్ణోగ్రత ఉండడంతో దయచేసి క్షేత్రస్థాయిలో కార్మికులు, ఇతరులు పని చేసే చోట త్రాగునీరు ఏర్పాటు చేయాలని, మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు పనిచేయకుండా చూడాలన్నారు. వేసవిలో త్రాగునీటి సరఫరాకి సంబంధించి మోటార్ల మరమ్మతు, ఇతర చిన్న మరమ్మత్తులను గ్రామపంచాయతీ, మండల పరిషత్ నిధులను ఉపయోగించి చేపట్టాలన్నారు. త్రాగునీటి సమస్యల కోసం డిపిఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడైనా నీటి సమస్య ఉన్న 24 గంటల్లో పరిష్కరించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు.– ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, హౌసింగ్ పిడి శైలజ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిఆర్డీఏ పిడి శైలజ, జిల్లా వ్యవసాయ అధికారి రవి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, జిల్లా స్వర్ణ గ్రామ వార్డు కార్యాలయాల అధికారి నాసర రెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి..

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**




అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, మే 11 :

జిల్లాలో ఈనెల 21 నుండి జూన్ 4 వరకు జరగనున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 15289 మంది కాగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 89 98 మంది దాకా పరీక్షలు వ్రాయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఉంటాయని అలాగే మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 45 పరీక్ష కేంద్రాలలో 45 మంది సూపర్వైజర్లు 2 ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 4 సి ట్టింగ్స్ స్క్వాడ్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయని దీనికి సంబంధించి పరీక్షలు సజావుగా జరిగే విధంగా ముందస్తుగా ప్రణాళిక బద్ధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు 1 గంట ముందు ఆయా పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని సూచించారు. ఎథిక్స్ మరియు హ్యూమన్ వాల్యూస్ పరీక్షలు జూన్ 5 న ఉదయం 10:00 నుండి 1 గంట వరకు జరుగుతాయని, పర్యావరణ విద్య జూన్ 6 న ఉదయం 10 గంటల నుండి1గంట వరకు నిర్వహిస్తారన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 7 న ప్రారంభమై 11వరకు ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు అనంతపురం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో నిర్వహించడం జరుగుతాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తీసుకుని రా వద్దని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అనుమతించబడవని ఆయా పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. పరీక్షల సమయాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా సాగించాలని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స నిమిత్తం వైద్య సిబ్బంది తో మెడికల్ కిట్స్ ,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఏర్పాటు చేయాలని, అలాగే ఆయా పరీక్ష కేంద్రాల్లో తాగునీటి వసతి, తగినంత గాలి , అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలు సమయంలో ఆ ప్రాంతంలో మూడు గంటల పాటు కచ్చితంగా జిరాక్స్ షాపులు మూసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేబర్ అధికారులను ఆదేశించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాలకు ప్రశ్న పత్రాలు మరియు జవాబు పత్రాలను పూర్తి భద్రతతో ఎస్కార్ట్ ద్వారా తరలించాలని ఈ విషయంలో పోస్టల్ అధికారులు కూడా జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ మరియు పంచాయతీ పరిధిలో ఉన్న పరీక్ష కేంద్రాల వద్ద సంబంధిత శాఖ అధికారులు పారిశుధ్య పనులు చేపట్టాలనిఏపీఎస్ఆర్టీసీ శాఖ ఆధ్వర్యంలో ఆయా రూట్లలో పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు ఇబ్బంది పడకుండా ప్రణాళిక బద్ధంగా అవసరమైన మేరకు గ్రామీణ ప్రాంతాల కు బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు, విద్యా, పోస్టల్ సమాచార శాఖ లు సమన్వయంతో నిర్దేశించిన పనుల విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డి ఆర్ ఓ మా లోల,ఇంటర్ మీడి యట్ ఆర్ ఐ ఓ వెంకట రమణ నాయక్, డి ఈ ఓ ప్రసాద్ బాబు, ఇన్చార్జ్ డిఎంహెచ్ఓ డా.శ్రీనివాస రెడ్డి , ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ శేషాద్రి, అసిస్టెంట్ పోస్టల్ అధికారి నూరుల్లా,డి ఈ సి సభ్యులు కృష్ణ మూర్తి, సలాబాయి, వెంకట స్వామి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'పామిడి'కి మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాక..

- హెలిప్యాడ్, కళ్యాణ వేదిక ఏర్పాట్లను పరిశీలించిన వైయస్సార్ సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మంత్రి మంత్రి సాకే శైలజానాథ్..










**అనంతపురం, కదిలించే వార్త, మే 11 :**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పామిడి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ లు పరిశీలించారు. పామిడి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ మధుసూదన్ కుమారుడితో,మాజీ ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజినేయులు కుమార్తె వివాహం ఇటీవల జరిగింది. పామిడి లో జరిగే వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరుకానున్నారు.ఈ సందర్భంగా హెలిప్యాడ్, రిసెప్షన్ వేదిక ప్రాంగణాన్ని పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, ఎమ్మెల్సీ మధుసూదన్, మాజీ ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజినేయులు, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, తరిమెల గోకుల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పరిశీలించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంలో అలసత్వం ఉండరాదు

**- : ఎట్టి పరిస్థితుల్లోనూ పాజిటివ్ పబ్లిక్ పర్ఫెక్షన్ లో మరింత పురోగతి తీసుకురావాలి**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**







**అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, మే 11 :**



– అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు.– జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 494 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వస్తున్న అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. సకాలంలో గడువులోపు అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతిరోజు అర్జీలను మానిటర్ చేయాలని, అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, పెండింగ్ ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు.– జిల్లాలోని ఆయా శాఖల పరిధిలో పాజిటివ్ పబ్లిక్ పర్ఫెక్షన్ కు సంబంధించి పనితీరు మరింత మెరుగు పడాలన్నారు. గత మార్చి, ఏప్రిల్ కు సంబంధించి జిల్లా ఫైర్ అధికారి, ఐసిడిఎస్, సివిల్ సప్లయిస్, పెన్షన్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మైనార్టీ, కాలేజ్ ఎడ్యుకేషన్, హౌసింగ్, డిఎస్ఓ, జిఎస్డబ్ల్యుఎస్, డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఓ, తదితర శాఖల పరిధిలో పాజిటివ్ పబ్లిక్ పర్ఫెక్షన్ లో పాజిటివ్ శాతం పడిపోయిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ పాజిటివ్ పబ్లిక్ పర్ఫెక్షన్ లో తక్కువ ఉండడానికి వీలు లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్జీదారుడికి ఎందుకు పరిష్కారం చేయలేకపోతున్నారో ఫోన్ చేసి తెలపాలన్నారు. నెగిటివ్ శాతాన్ని తగ్గించి పాజిటివ్ శాతం మరింత మెరుగుపడేలా చూడాలని, పాజిటివ్ శాతం 80 – 90 శాతానికి తక్కువ కాకుండా చూడాలన్నారు. ఆయా శాఖల్లో ఎక్కడెక్కడ నెగిటివ్ సమాచారం వస్తుందో అక్కడ వారంలో హెచ్ఓడిల స్థాయిలో అధికారులు ఒకసారి తనిఖీలు చేయాలన్నారు. ఏ అంశంలో నెగిటివిటీ వస్తుందో పరిశీలించాలని, పాజిటివ్ శాతంలో వెనుకబడిన అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని మరింత పురోగతి సాధించాలన్నారు.– ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, హౌసింగ్ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, డిసిఓ అరుణకుమారి, డిపిఓ నాగరాజునాయుడు, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, మెప్మా పిడి విశ్వజ్యోతి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్యాన్ని జయించి ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించిన విద్యార్థులు జిల్లా కలెక్టర్ ప్రశంసలు



పుట్టపర్తి, కదిలించే వార్త, మే 11:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏపీ సమగ్ర శిక్ష అమరావతి ఆధ్వర్యంలో నిర్వహించిన అడ్వెంచర్ స్పోర్ట్స్ కార్యక్రమంలో భాగంగా అంగవైకల్యం కలిగిన విద్యార్థులు మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించి అరుదైన ఘనత సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 25 మంది విద్యార్థుల బృందం ఏప్రిల్ 25న 5364 మీటర్ల ఎత్తులోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు చేరుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ బృందంలో విజేతగా నిలిచిన శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలానికి చెందిన విద్యార్థి పసల ప్రసాద్‌ను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థికి శాలువా కప్పి సత్కరించిన కలెక్టర్.. శారీరక లోపాలను అధిగమించి పసల ప్రసాద్ సాధించిన ఈ విజయం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప, స్పోర్ట్స్ కన్సల్టెంట్ కడపల శంకర్, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్పీ పుల్లన్న మరియు సమగ్ర శిక్షా సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లపై అధికారులతో డెడికేటెడ్ కమిషన్ సమీక్ష సమావేశం నిర్వహించబడింది



పుట్టపర్తి, కలెక్టరేట్ కదిలించే వార్త, మే 11:






శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గల పీజీఆర్ఎస్ హాల్ నందు సోమవారం మధ్యాహ్నం డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా, ×.ూా.ూ (=వ్ఎ.) ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించబడింది. మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ అధికారులతో ప్రధానంగా ఈ క్రింది అంశాలపై సమీక్షించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, రిజర్వేషన్ల ఖరారులో పాటించాల్సిన నిబంధనలపై సుదీర్ఘంగా చర్చించారు.జిల్లాలో అర్బన్ ఫ్రేమ్ సర్వే (ఖఖీూ) పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో సర్వేలు మరియు గణాంకాల సేకరణలో పారదర్శకత పాటించాలని, రిజర్వేషన్ల ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.సమీక్షా సమావేశం అనంతరం, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు కమిషన్ చైర్మన్ ని కలిశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి తమ అభ్యంతరాలను, సూచనలను వినతిపత్రాల రూపంలో చైర్మన్ శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా కి సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, ఆర్డీవో సువర్ణ , సీపీఓ విజయ్ కుమార్ , డీపీఓ సమత, మున్సిపల్ కమిషనర్లు, జెడ్పీ సీఈఓ, డీఎల్డీఓలు, బీసీ కార్పొరేషన్ ఈడీ, ఎస్జీఎస్డబ్ల్యూ కోఆర్డినేటర్, డీబీసీడబ్ల్యూఓ మరియు ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు కేంద్ర రక్షణ శాఖ మంత్రివర్యుల పర్యటనను విజయవంతం చేయాలి

**- ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి**

**- జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్**





**పుట్టపర్తి, కలెక్టరేట్ కదిలించే వార్త, మే 11:**

ఈనెల 15వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి వర్యులు రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, దేశ రక్షణ శాఖకు సంబంధించిన ప్రాజెక్టు శంకుస్థాపనకు రనున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్యులు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ఎలాంటి లోటుపాట్లుకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సీఎం పర్యటన కోసం పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. హెలిప్యాడ్ వద్ద ఆర్ అండ్ బి అధికారులు బ్యారికేడ్ లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ నుంచి వెళ్లే రూట్ మ్యాప్ లను పక్కాగా సిద్ధం చేయాలన్నారు. సౌండ్ సిస్టం, ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని సమాచార శాఖ అధికారికి, శానిటేషన్ ను నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, అత్యవసర సేవలకు డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు, అగ్నిమాపక వాహనము ఏర్పాటు చేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రజల రాకపోకలకు అసౌకర్యం కలిగించకుండా, హంగు ఆర్బాటాలకు పోకుండా సజావుగా బహిరంగ సభను నిర్వహించే విధంగా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో భారీ పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధికి కొత్త దిశ

**- లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ -**

**- ఆమడగూరులో రూ.51 వేల కోట్ల రిలయన్స్ సోలార్ ప్రాజెక్ట్**

**- వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్న ప్రాజెక్టులు**

**- సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కృతజ్ఞతలు**













**పుట్టపర్తి, కదిలించే వార్త, మే 11:**

పుట్టపర్తి నియోజకవర్గంలో భారీ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఈప్రాంత అభివృద్ధికి కొత్త దిశ దక్కనుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. పుట్టపర్తిలో లక్ష కోట్ల వ్యయంతో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఎంతో కృషి చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అలాగే ఆమడగూరులో రూ.51 వేల కోట్లతో రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుండటం నియోజకవర్గ రూపురేఖలను పూర్తిగా మార్చివేస్తుందని పేర్కొన్నారు. ఈ పరిశ్రమలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో సాధ్యమైందన్నారు. పుట్టపర్తిలో 650 ఎకరాలలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ప్రధాని నరేంద్ర మోడీ ఈ ప్రాంతంపై ఆసక్తి చూపారని అందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సత్యసాయిబాబా నడయాడిన పుణ్యక్షేత్రంపై ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక అభిమానం ఉందని గత ఏడాదిలో సత్య సాయి బాబా శతజయంతోత్సవాలకు విచ్చేసిన సందర్భంగా ఈ ప్రాంత ప్రజలపై ప్రత్యేక అభిమానంతో పరిశ్రమలు ఏర్పాటుకు ఎంతో మొగ్గు చూపారని కొనియాడారు. ఈనెల 15న చపాతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మరియు కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తోపాటు ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇతర మంత్రులు పర్యటన సందర్భంగా ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కేంద్ర రక్షణ శాఖ అధికారులు జిల్లా ప్రభుత్వ అధికారులు తదితరులు కలిసి జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ పరిశ్రమల ద్వారా క్షేత్రస్థాయిలో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను తీసుకురావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే దేశ అభివృద్ధి దిశగా పరిశ్రమలకు ప్రోత్సాహం అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మే 15న పుట్టపర్తిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పర్యటన నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సతీష్ బాబు, కేంద్ర రక్షణ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పుట్టపర్తి ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710